# కరీంనగర్ వార్త

గురువారం 27, అక్టోబర్ 2022 | 16 పేజీలు


## అయిల్ ఫామ్‌తో అధిక లాభాలు



2లో...

# పడకేసిన పల్లె ప్రగతి

- నిధులు లేక సతమతమవుతున్న జీపీలు
- తలలు పట్టుకుంటున్న సర్పంచ్‌లు
- గ్రామాల్లో లోపిస్తున్న పారిశుద్ధ్యం పనులు
- ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం

**కోనరావుపేట, ప్రభాతవార్త:** గ్రామాల్లో పల్లె ప్రగతి పడకేసింది. నిధులు లేమితో గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నెలలుగా నిధుల కొరతతో సర్పంచ్‌లు పనులు చేయించేందుకు అవస్థలు పడుతున్నారు. గతంలో పల్లె ప్రగతి పథకంలో చేసిన పనులకు నెలల తరబడి బిల్లులు రాక సర్పంచ్‌లు ఇబ్బందులు పడ్డారు. ప్రతి నెల మంజూరు చేసే ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో లేకపోవడంతో పల్లె ప్రగతి పై ప్రభావం చూపుతోంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి, ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఏర్పడింది.

2 లో..



# అంత్యోదయ అంతే సంగతులు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంత్యోదయ అన్న యోజన ఆహార భద్రత కార్డుదారులకు రాయితీపై ప్రతినెలా కిలో పంచదార పంపిణీ జరుగుతుంది. గత మూడు నెలలుగా (జూన్, జూలై, ఆగస్టు) డీలర్లు కూడా డీడీలు కట్టలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెప్టెంబర్‌లో ఎనిమిది మంది డీలర్లు పంచదార కోసం డీడీలు కట్టారు. రాయితీ పంచదార ఎంఎల్ఎస్ పాయింట్లకు కూడా రాలేదు. ఫలితంగా డీలర్లు డీడీలు కట్టేందుకు విముఖత చూపిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతినెల 13 వేల 542 మందికి అంత్యోదయ లబ్ధిదారులకు 35 కిలోల బియ్యంతో పాటు కిలో పంచదార పంపిణీ చేయాల్సి ఉంది.





2 లో..

## ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేలా
# ఏర్పాట్లు చేయాలి

2లో...



- కొనుగోలు కేంద్రాలు తెరవాలి
- తాలు, మట్టి పెళ్లలు లేకుండా అరబెట్టిన ధాన్యంనే కేంద్రాలకు తేవాలి
- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** వానకాలం ధాన్యం కొనుగోళ్ళు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు మిల్లర్లు సహకారం అందించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు.

## నవంబర్ 5 నాటికి ప్రాథమిక పాఠశాల
# పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



2వ పేజీలో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నవంబర్ 5 నాటికి రాఘవాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మౌళిక సదుపాయ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మన ఊరు మన బడి కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు.

# పడకేసిన పల్లె ప్రగతి

మొదటి పేజీ తరువాయి...

కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధుల ఖర్చులో పారదర్శకత పాటించేలా నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమ చేయాలని చర్యలకు పునుకుంది. దీంతో పంచాయతీలకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు తీశారు. నాలుగు నెలలుగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లోపించడం,రెండు ప్రభుత్వాల నుంచి పైసలు జమ కాకపోవడంతో గ్రామ పంచాయతీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో కార్మికులకు అందజేసే జీతాలు పంపిణీ చేయలేని పరిస్థితితో పంచాయతీలు ఉన్నాయి. అదేవిధంగా తాగు నీటి సరఫరా, మురికి కాల్వల శుభ్రం, ట్రాక్టర్ డీజిల్‌తో పాటు నిర్వహణ భారం లాంటి పనులతో గ్రామ పంచాయతీలు సతమతమవుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అదేవిధంగా చిన్న గ్రామ పంచాయతీల్లో నిధులు లేక పరిస్థితి మరింత దయనీయంగా మారింది. చిన్న



గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పాలన చేస్తుండగా, మరే ఇతర మార్గాలతో నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్యం పనులు కాస్త కొన్ని గ్రామాల్లో ప్రజలే స్వచ్ఛందంగా చేసుకోవడం విశేషం. ఇప్పటికైనా గ్రామాల్లో నెలకొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకోని వెంటనే నిధులు విడుదల చేయాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోరుతున్నారు.

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలి




మొదటి పేజీ తరువాయి...

బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియెకాన్ఫరెన్స్‌లో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. రైతుల నుండి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్రాలలో గన్ని బ్యాగులు కొరత లేకుండా చర్యలు తీసుకొవాలని అధికారులకు అదేశించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని అన్నారు. కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు కేంద్ర బాధ్యులను దిశా నిర్దేశం చేశారు. ధాన్యం ఏ గ్రేడ్ కు 2060, కామన్ 2040 రుపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పని చేస్తు వానకాలం ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్‌డివో శ్రీనివాస్, పవన్‌కుమార్, సీఈవో గౌతం రెడ్డి, డిఎస్‌వో జితేందర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ హరికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రణధీర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, డిటివో కొండాల్‌రావు, డిఆర్‌డివో మధన్ మోహన్ పాల్గొన్నారు.

## అంత్యోదయ అంతే సంగతులు

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం డీలర్లకు సబ్సిడీ పంచదార 13 రూపాయల 50 పైసలకు ఇస్తుంది. డీలర్లు అంత్యోదయ కార్డు దారులకు కిలో 13.75 పైసలకు పంచదార ఇస్తుంటారు. జిల్లాలో రెండు ఎంఎల్ఎస్ పాయింట్లకు ప్రతినెల రేషన్ డీలర్లు చెల్లించిన డీడీలు ఆధారంగా పంచదార దిగుమతి అవుతుంది. పట్టణాల్లో తక్కువ కమిషన్ వస్తుందని, కొందరు మండల కేంద్రాల్లో చెల్లించే వెసలుబాటు లేదని మరికొందరు డీలర్లు డీడీలు చెల్లించడం లేదని పేర్కొంటున్నారు.

**పంచదార పక్కదారి పట్టకుండా చూస్తాం..:** గత మూడు నెలల నుంచి జిల్లాలో అంత్యోదయ కార్డులకు సంబంధించిన పంచదార దిగుమతి కాలేదు. ఎంఎల్ఎస్ పాయింట్లలో పంచదార అలాట్‌మెంట్ అయిన గోదాంలో స్టాక్ లేదు. రాయితీ పంచదార నవంబర్ నుంచి రేషన్ దుకాణాలకు పంచదార పంపిణీ జరిగేలా చూస్తాం. డీలర్లు కూడా డీడీలు కట్టేందుకు ఆసక్తి చూపడం లేదు. పంచదారకు డీడీలు కడితే రేషన్ బియ్యం అలాట్మెంట్ చేసే విధంగా డీలర్లకు సూచనలు చేస్తాం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సివిల్ సప్లై అధికారి జితేందర్‌రెడ్డి. రాయితీ పంచదార పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బావుసాయిపేటలో తుపాకీ కలకలం..

**- స్వాధీనం చేసుకున్న పోలీసులు - తుపాకీ ఎక్కడిదని పోలీసు ఆరా**

**- మండలంలో సంచలనం రేపిన ఘటన**

**కోనరావుపేట,ప్రభాతవార్త**

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో తుపాకీ దొరకిన సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది .గ్రామానికి చెందిన నేవూరి హన్మంతు భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో హన్మంతు కొడుకు తన తండ్రితో వాగ్వాదానికి దిగి తన తల్లికి మెరుగైనా వైద్య సేవలందిస్తే జీవించేదనీ, తన తల్లి మృతికి కారణం తన తండ్రి హన్మంతు అని వాదానికి దిగాడు. దీంతో కొపోద్రేకుడైనా హన్మంతు ఇంట్లో సూట్‌కేస్‌లో ఉన్న తుపాకి తీసి కొడుకు పై కాల్పులు జరిపే ప్రయత్నం చేయగా, అక్కడే ఉన్న బంధువులు అడ్డుకోని తుపాకీని పక్కనే ఉన్న పంట చేనులో విసిరారు. ఈ విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందిచడంతో సంఘటనకు చేరుకోని ఆరు బుల్లెట్లు కలిగిన తుపాకితో పాటు రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఈ తుపాకీ హన్మంతుకు ఎలా వచ్చిందనీ కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయమై ఎస్ఐ రమాకాంత్‌ను వివరణ కోరగా తుపాకీ దొరికిన విషయం వాస్తవమేనని, తుపాకీ ఎక్కడి నుంచి వచ్చిందని కోణంలో పూర్తి దర్యాప్తు చేస్తున్నామని, తదుపరి సమాచారం తెలుపుతామని ఆయన వివరించారు.

## అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జన్‌నెక్స్ విద్యార్థులు

**రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ డబుల్స్ పోటీలకు ఎంపిక**

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త**

విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన పెంచాలని, వారికి కావాల్సిన వనరులను కల్పించాలని తద్వారా ఘనవిజయాలు సాదింపజేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థ అధినేత డా: వి నరేందర్‌రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ డబుల్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పాటశాలలో వివిధ క్రీడలలో నిష్ణాతులైన వ్యాయామా ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ పోటీలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు తగిన ప్రోత్సాహకాలను అందజేస్తూ వారిలో పోటీతత్వాన్ని వెలికి తీస్తూ వివిధ పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డిం



**సారంగాపూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని మ్యాడారం తండా, గ్రామ అనుబంధ గూడెం తలుపుల గుట్టకి వెళ్లడానికి ఉపయోగించే వంతెన గత వర్షాల కారణంగా వంతెన కొట్టుకుపోగా, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి బుధవారం వంతెనను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గత మూడు మాసాల క్రితం వంతెన కొట్టుకుపోయిన పట్టించుకునే నాథుడే లేడన్నారు. వంతెనను మరమ్మత్తులు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం అని అన్నారు. శాశ్వత మరమ్మత్తులు కావాలంటే ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని, వంతెన మరమ్మత్తుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ఆయన రేచపల్లి, లచనాయక్ తాండా గ్రామంలో మృతి చెందిన వ్యక్తుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట నాయకులు ఎండి ఇబ్రహీం, ప్రసాద్‌గౌడ్, ఆనంద్‌రెడ్డి, నరసింహారెడ్డి, పడాల రత్నాకర్ రెడ్డి, పురుషోత్తం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 5 నాటికి ప్రాథమిక పాఠశాల పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నవంబర్ 5 నాటికి రాఘవాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మౌళిక సదుపాయ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మన ఊరు మన బడి కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. పెయింటింగ్, ఉపాధి హామీ పనులు, మన ఊరు మన బడి పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేసే విధంగా అధికారులు కార్యచరణ అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల కాంపౌండ్ వాల్ ఎత్తు దర్గా ఉన్న వైపు మరింత పెంచాలని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో తాగు నీటి సరఫరా పనులు పూర్తి చేయాలని, విద్యార్థుల కోసం నిర్మించే టాయిలెట్స్‌లో నిరంతర నీటి సరఫరా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. పాఠశాల ఫ్లోరింగ్ పనులు ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఈఈ పంచాయతీ రాజ్ మునిరాజ్, డిఈ పెద్దపల్లి శంకరయ్య, ఎంపిడిఓ రాజు, ఎఈ మదన్ మోహన్, మండల విద్యా శాఖ అధికారి, సంబంధిత అధికారులున్నారు.



## అయిల్ ఫామ్‌తో అధిక లాభాలు

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

మొదటి పేజీ తరువాయి...

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** అయిల్ ఫామ్ సాగుతో రైతులకు సుస్థిర లాభాలు పొందుతారని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని చంద్రంపేటలో పామ్ ఆయిల్ నర్సరీని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. నర్సరీకి సంబంధించిన వివరాలను కంపెని అధికారులతో అడిగి తెలసుకున్నారు. ఆయిల్ పామ్ సాగుకు మన నేలలు అనుకూలమని ధీర్ఘకాలిక ప్రయోజనాలు ఇచ్చే ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలని అన్నారు. పంటకు గిట్టు బాటు ధర వచ్చి రైతులకు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ సాగు చేయాలని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. క్షేత్ర సందర్శనలో జిల్లా ఉద్యాన అధికారిణి జ్యోతి, ఎం స్రవంతి, జైన్ కంపెని మేనేజర్ దివాకర్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పీఎంపీ, ఆర్ఎంపీలు నిబంధనల మేరకు పనిచేయాలి

**జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని గ్రామాల్లో నిరంతర వైద్య సేవల్ని అందించే పీఎంపీ, ఆర్ఎంపీల ప్రథమ చికిత్సా కేంద్రాలపై జిల్లా వైద్యశాఖ, మండల వైద్య శాఖ అధికారులు తనిఖీలు చేసి తమ జీవనోపాధిపై దెబ్బ తీసే ప్రయత్నం చేస్తుందని మండల పీఎంపీ, ఆర్ఎంపీల సంఘం అధ్యక్షుడు ఉల్లెంగుల తిరుపతి ఆరోపించారు. వీరి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో ఈ అంశాలను స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులగా హాజరైన జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల్ని అందిస్తున్న పీఎంపీ, ఆర్ఎంపీల సేవలు ప్రశంసనీయమన్నారు. కొంత మంది పరిధికి మించి వైద్యం చేస్తున్నట్లు తమ దృష్టికి కూడా వచ్చిందని, సామాన్యుల ఆరోగ్యంతో చెలగాటమాడవద్దని, అర్హతల గల విధి విధానాలకు లోబడి మాత్రమే వైద్యం అందించాలన్నారు. ఖచ్చితంగా పీఎంపీ, ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి గౌరవ ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళేలా కృషి చేస్తామని జడ్పీటీసీ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లలో కూడా అన్ని రకాల వైద్య సేవల్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని జడ్పీటీసీ కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ జంగ రమణారెడ్డి, పన్యాల శ్యాం సుందర్‌రెడ్డి, సాంబారి కొమురయ్య, ఎండీ సర్వర్ పాషా, పోటు మల్లారెడ్డి, పీఎంపీలు, ఆర్ఎంపీలు ఎండీ రసూల్, కాశరాజు వెంకటమల్లయ్య, మేరగు వీరేశం, ఉల్లెంగుల పాపయ్య, దాసరి సదానందం, నాగరాజు, తులసీరామ్, ఎన్ఆర్ స్వామి, బాలరాజు, జైపాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేవ కోసమేన 108 సేవలు

## -ఎంపి విరళంగా ఇచ్చిన అంబులెన్స్‌లో చెత్త సరఫరా అడ్డుకున్న బిజేపి నాయకులు

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>

జిల్లా ప్రజలకు మెరుగైన అత్యవరస సేవలు అందించడం కోసం కరీంనగర్ పార్లమెంట్ బండి సంజయ్ విరళంగా ప్రభత్వ ఆసుపత్రికి అందించిన 108 అంబులెన్స్ చెత్తను తరలించడంపై వివాదం చోటు చేసుకుంది. ఈ సంఘలనకు సంబందించిన వివరాసిలు సిరిసిల్ల పట్టణంలో బుధవారం ఎమ్మార్వో కార్యలయం అవరణలోని డయెగ్నస్టిక్ సెంటర్‌లో మెడికల్ చెత్తను వైద్య సిబ్బంది ఎంపి బండి సంజయ్ విరళంగా అందజేసిన 108 అంబులెన్స్‌లో తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్ధానిక



బిజేపి నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాజి మున్సిపల్ ఛైర్మన్ అడెపు రవీందర్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా 108 సేవలు వినియె గించుకోకుండా పక్కదారి పట్టి చేందుకు చెత్త సేకరణ కోసం వినియో గిస్తున్నరని మండిపడ్డారు. జిల్లాలో బిజేపి ప్రజల్లో అదరణ పోందడం



ఓర్వలేక అంబు లెన్స్‌పై ఎంపి బండి సంజయ్, ప్రధాని మెడి చిత్ర పటాలు ప్రజల్లోకి వెళ్తుతుందని అక్కసుతో ఇలాంటి ఘతకాలకు పాలు పడుతు న్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. గతంలో సైతం ఇలా వ్యవహరించడంపై నిలదియగా మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసు కుంటామని చెప్పిన వైద్యాధికారులు తిరిగి చెత్త సేకరణ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అసుపత్రి సూపరిండెంట్ బాధ్యులు చేస్తు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కైలాస్ పాల్గొన్నారు.

# ప్రజలకు తడి చెత్త, పొడి చెత్తపై అవగాహనకై సెల్ఫీ పాయింట్ ఏర్పాటు

## - మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>

స్వచ్ఛ సర్వేక్షన్ 2022-2023లో భాగంగా వేములవాడ పట్టణ ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయుట గురించి అవగాహన కల్పించడం కోసం మున్సిపల్ కార్యాలయంలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను ఆకర్షించే విధంగా, తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చేసే విధానాన్ని ప్రజలకు చేరవేసే విధంగా ఈ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు తప్పనిసరిగా తడి, పొడి చెత్తను స్వచ్ఛందంగా వేరుచేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు అందించాలన్నారు. తడి చెత్తను ఎవరికి వారు ఇంట్లో కంపోస్టు చేసి ఎరు వుగా మార్చి తమ ఇంట్లో ఉన్న చెట్లకు ఉపయోగించు కోవా




లని దాని ద్వారా ఎటువంటి హానిక రమైన రసాయనాలు వాడని ఆరోగ్య కరమైన పండ్లు పూలను పొందవచ్చని దాని ద్వారా మన ఆరోగ్యం ఎంతో మెరుగుపరుచుకోవచ్చన్నారు. అలాగే పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు అందిస్తే దానిని రీసైకిల్ గానీ రియూస్ కానీ చేసి మున్సి పల్‌కు ఆదాయం సమకూర్చవచ్చని తద్వారా ముని సిపల్ సుందరీకరణ, మెరుగైన సాని టేషన్ కోసం ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.అన్వేష్, పాలకవర్గం సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, సిస్టం మేనేజర్ వంశీకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చేనేత కార్మికులతో చెలగాటమాడుతున్న బీజేపీ

### : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>



బీజేపీ ప్రభుత్వం చేనేత కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలుపించాలని కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు ఇంచార్ ్జగా వ్యవహరిస్తున్న నారాయణపూర్ మండలం పుట్టపాక గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా చేనేత కార్మికుల సంఘ అధ్యక్షులు అరివేణి రాంబాబుతో కేంద్ర ప్రభుత్వం వస్త్రాలపై విధిస్తున్న 5శాతం జీఎసీ ్ట వెంటనే తొలగించాలని ఎమె ్మల్యేను కోరారు. బీజేపీ ప్రభుత్వం విధిస్తున ్న జీఎస్టీని తొలగించాలని పోస్టుకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్నామని, కార్మికులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సామల్ల భాస్కర్, ఉప సరప ంచ్ పక్కాల చంద్రశేఖర్, నాయకులు నాగరాజు, నాగమల్లేశ్వర్, టీఆర్ఎస్ కోరుట్ల పట్టణ, మండలాధ్యక్షులు, అన్న ం అనీల్, దారిశెట్టిరాజేష్, నాయకులు మారు సాయిరెడ్డి, సురేష్‌గౌడ్, జిందం లక్ష్మీనారాయణ, ఫహీం, వినోద్, శివ, ఆనంద్, సహదేవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఘనంగా ప్రారంభమైన కార్తీకమాసం వేడుకలు

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>





దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం కార్తీకమాసం వేడుకలు ప్రారంభమయ్యాయి. కార్తీకమాసం ప్రారంభంతో రాజన్న ఆలయం భక్తుల శివనామస్మరణతో మారుమోగాయి. వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు రాజన్న దర్శనానికి తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. కార్తీకమాసం సందర్భంగా ఆలయం ముందు భక్తులు దీపాలు వెలిగించారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కోడెమొక్కులు చెల్లించుకున్నారు.

## వైభవంగా గంగాహారతి

<u>ధర్మపురి, ప్రభాతవార్త :</u>

కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గంగా హారతి కార్యక్రమంలో భాగంగా స్థానిక గోదావరి నదికి హారతి కార్యక్ర మాన్ని నిర్వ హించారు. సాయంత్రం వేళలో అర్చకులు, అధికారులు, సిబ్బంది,



భక్తులు దేవస్థానం నుండి మంగళవాయిద్యాలతో గోదావరి నది వరకు వెళ్లారు. గోదావరి మాతకు పూజలు నిర్వహించిన అనంతరం గోదావరి నదిలో దీపాలు వదిలారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, మున్సిపల్ కమిషనర్ రమేష్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు గునిశెట్టి రవీందం

## చేనేత కేంద్రం విధించిన జీఎస్టీ పన్నులు రద్దు చేయాలి - జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్

<u>ఎలిగేడు, ప్రభాతవార్త :</u>



ఎలిగేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం చేనేతపై పన్నును రద్దుచేసి కేంద్రం రద్దు చేసిన పథకాలను మళ్లీ అమలు చేయాలని జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర జౌళి శాఖ మాత్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు లక్ష పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా బుధవారం కేంద్ర ప్రభుత్వానికి పోస్ట్ కార్డును పంపించారు. కేంద్రం రద్దు చేసిన హ్యాండ్లూమ్ బోర్డు త్రిబుల్ ఆర్ మార్కెటింగ్ ఇన్సెంటివ్ హోంవర్క్ షెడ్ లాంటి పథకాలను పునరుద్ధరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తెచ్చి చిన్న వ్యాపారులకు తీవ్ర నష్టం తెచ్చిందన్నారు. తెలంగాణలో అమలవుతన్న నీ తన్న భీమా యారను సబ్సిడీ నేత కార్మికులకు ఆసరా పెన్షన్లు అందిస్తూ నేత కార్మికులను ఆదుకుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నేతన్నల కడుపు కొట్టడానికి జీఎస్టీ అమలు చేస్తూ చేనేత కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. కేంద్రం తెచ్చిన జీఎస్టీ వల్ల మరమగ్గాలు మూలన పడ్డాయని స్వాతంత్ర భారత పోరాటంలో స్వదేశీ ఉద్యమములు చేనేత కార్మికుల పాత్ర మరువలేనిది అన్నారు. కేంద్రం ఇప్పటికైనా చేనేతపై విధించిన జీఎస్టీ రద్దు చేయాలని లక్ష్య పోస్టు కార్డుల ఉద్యమములు పాలుపంచుకున్నారు.

## దీపావళి పండుగను జరుపుకున్న మండల ప్రజలు

<u>కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :</u>

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వర వ్రతాన్ని ఆచరించారు. స్త్రీలు గౌరీమాతను పూజించి తమ పిల్లలను మాంగల్యాన్ని కాపాడాలని గౌరీ మాతను కోరారు. దీపావళి పండుగ చెడుపై మంచి విజయం సాధించిన రోజు ఆయా గ్రామాలలోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

## హత్య కేసులో ఇద్దరు అరెస్ట్ పరారీలో సుల్తానాబాద్ సిఐ ఇంద్రసేనారెడ్డి

<u>ఎలిగేడు, ప్రభాతవార్త :</u>




చిన్నచిన్న కుటుంబ కలహాలను పెంచుకొని బంధుత్వాలను మరిచిపోయి సొంత అక్క కొడుకు అయినా పల్లెపు ప్రశాంత్‌ను అత్యంత వాసనవికంగా హత్య చేసిన కాచాపూర్ గ్రామానికి చెందిన ఏ వన్ ముద్దాయి గండికోట రాజమౌళి ఎటు ముద్దాయి గండికోట వెంకటస్వామిలను పక్క సమాచారంతో అరెస్టు చేసినట్లు సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. బుధవారం జూలపల్లి పోలీస్ స్టేషన్లో ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన వడ్డెర కులానికి చెందిన పల్లెపు ప్రశాంత్ పై మృతుని మేనమామలు రాజమౌళి మల్లేశం కర్రలతో విచక్షణ రైతంగా దాడి చేయగా తల మోహంపై బలమైన గాయాలు కాగా కరీంనగర్ ఆస్పత్రిగా తరలించగా మృతి చెందాడు. పక్క సమాచారంతో ఆరెస్టు చేసినట్లు తెలిపారు. ఎ 3 ముద్దాయి గండిఓట మల్లేశం, గండికోట రజిత, ఏ సిక్స్ గండికోట శాంతమ్మలు పరారీలో ఉన్నారని త్వరలో వాళ్లను పట్టుకుంటామని సిఐ వెంట జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ సిబ్బంది ఉన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్

<u>కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :</u>

గంగారం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ దగ్గర నూతనంగా నిర్మించబడుతున్న డ్రైనేజీ పనులను బుధవారం సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధులు, నాలుగు లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు ఇనుగాల పుష్పలత రమేష్, అనుమల చంద్రయ్య, అంబాల రాజేందర్, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని రద్దు చేయాలి

## పెగడపల్లి వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్

పెగడపల్లి - ప్రభాతవార్త :

చేనేత కార్మికుల సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకొచ్చేందుకు లక్షలాది ఉత్తరాలు రాయాలని మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ఇచ్చిన పిలుపు మేరకు నేడు పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, బతికపల్లి పద్మశాలి సంఘం నాయకులు ప్రధాని నరేంద్ర మోడికీ పోస్ట్ కార్డులు రాశారు. ఈ సందర్బంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు, చేనేత ఉత్పత్తులపై ఉన్న ఐదు శాతం జీఎస్టీని వెంటనే రద్దు



చేయాలన్నారు. చేనేత కార్మికులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలన్నింటిని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా చేనేత ఉత్పత్తులపై పన్ను వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో యావత్ భారత జాతిని ఏకతాటిపై నడిపించిన చేనేత వస్త్రాలపైన పన్ను వేసిన తొలి ప్రధాని మోడినేనని విమర్శించాడు. దేశంలో రెండో అతి పెద్ద రంగమైన చేనేతపై వెంటనే పున్నును రద్దు చేయ్యాలని పోస్ట్ కార్డులో తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి అందె వెంకటేశం, పద్మశాలి సంఘం నాయకులు కముటం కొమురయ్య, తుమ్మ సత్తయ్య, వోల్లాల వెంకటేశం, కొమాకుల రమేష్, గుర్రం స్వామి, అందె తిరుపతి, వేముల రవి, చింతకింది రమేష్ తదితరులు ఉన్నారు.

# సీయం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త

టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మీ పథకం, అనారోగ్యంతో ఆస్పత్రుల పాలైన నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని లక్ష్యంతో చేపట్టిన సీయం రిలీఫ్ ఫండ్ పథకాలలో భాగంగా మంజూరైన చెక్కులను స్థానిక ఎమె ల్యే కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. మండలానికి చెందిన 34సీయం రిలీఫ్ ఫండ్ రూ. 14లక్షల 90వేల 4వందల చెక్కులను, పట్టణానికి చెందిన 60సీయం రిలీఫ్ ఫండ్ రూ. 24లక్షల 84వేలు, 70మంది కళ్యాణలక్ష్మీ రూ. 70లక్షల 8వేల 120విలువగల చెక్కులతో మొత్తం రూ. కోటి 9లక్షల 82వేల 520 చెక్కులను అందజేశారు.

**ప్రధానికి పోస్టుకార్డులు రాసిన సంజయ్**

చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికుల సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకు వచ్చేందుకు లక్షలాది ఉత్తరాలు రాయాలని పిలుపు నిచ్చిన మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు స్థానిక ఎమె ల్యే క్యాంపు కార్యాలయంలో ప్రధాన మంత్రి మోదీకి పోస్టు కార్డులను వ్రాసారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సంజయ్‌కుమార్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు, చేనేత ఉత్పత్తులపై ఉన్న 5శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు సంబంధించిన అంశాలను ఒక ప్రకటనలో విడుదల చేశారని, చేనేత కార్మికులకు సంబంధించిన సమస్యలను అనేక సందర్భాలో వివిధ వేధికల ద్వారా కేంద్ర



ప్రభుత్వం దృష్టికి సీయం కేసీఆర్ తీసుకెళ్లారని, వాటిపై కేంద్ర ప్రభు త్వం నుండి సానుకూల స్పందన రాలే దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూప వెంకట్రావ్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# 15అంశాలు ఏకగ్రీవం

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో 15అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్ పనుల పరిశీలన పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య బుధవారం పరిశీలించి, పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతతో కూడి పనులు చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మీ, మేనేజర్ శ్రీనివాస్, టీపీఎస్ రమ్య, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్‌లతో పాటూ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# చేనేతపై జిఎస్టిని రద్దు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

చేనేత ఉత్పుత్తులపై జిఎస్టిని రద్దు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ విద్యానగర్‌లో పోస్టు కార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశంలో గతంలో ఏ ప్రభుత్వాలు విధించిన విధంగా ప్రజలకు అత్యవసరమైన పాలు, అహార పదార్థలు, వస్త్ర



పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం జిఎస్టిని విధించడం హేయమైన చర్య అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పక్షన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా పంపించడం జరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల వారి వృత్తులు వారి ఉపాధి మార్గాలు ప్రోత్సహకాలను ఉపాధి కల్పిస్తు తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభివృద్ధికి విశేష కృషి చేస్తు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుక వెళ్తుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి చైర్మన్ దూస భూమయ్య, నాయకులు బొల్లి రామ్మోహన్, మావిడాల కృష్ణ, శేఖరు, శ్రీనివాస్, గాజుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణం తనిఖీ

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

మండలంలోని ఇదిలాపూర్ గ్రామంలో బుధవారం సివిల్ సప్లై అధికారులు రేషన్ దుకాణం తనిఖీ చేశారు. షాపులో ఉన్న స్టాక్ రిజిస్టర్, ఎలక్ట్రిక్ కాంటా, పరిశీలించారు. డిటిసిఎ స్ శంకర్, ఎఫ్ ఐ షఫీ తనిఖీ చేసిన వారిలో

కోరుట్ల వార్త

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు జేఎన్‌టీయూ విద్యార్థి

రామగిరి, అక్టోబర్26, ప్రభాతవార్త



మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌పల్లిలో జరిగే జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీల్లో పాలో న్నడంకు మంథని జేఎన్‌టీయూ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే బుధవార రామడిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులు వంరగల్‌లో జరిగిన రూరల్ గేమ్స్ ఛాపింయన్‌షిఫ్ 2022 పోటీల్లో పాల్గొన్న నలుగురు విద్యార్థుల్లో ఒక విద్యార్థి దుర్గాప్రసాద్ అత్యుత్తమ ప్రతిభను కనబర్చి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికై నవంబర 3నుంచి మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌పల్లిలో జరిగే జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీల్లో పాల్గొన్నడంకు ఎంపికవ్వడంతో ప్రిన్స్‌పాల్ విద్యార్థికి ప్రంశాస పత్రం అందించి షీల్డ్‌తో సన్మానించారు. జాతీయ జట్టులో ప్రతిభను కనబర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవికూమార్, పింగిళి కృష్ణరెడ్డి, ఒదేలు, తదితర కళాశాల సిబ్బందిలున్నారు.

# పరామర్శించి సహాయం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మాదాపూర్ గ్రామ చెందిన వరికుప్పల వెంకటి శిరీషల గుడిసె ఇటీవల ప్రమాదవశత్తు దగ్ధం కాగ బిజెపి నాయకురాలు మాజీ జెడ్పీటీసీ జె.ఎన్ సునీతవెంకట్ బుధవారం పరామర్శించి, క్వింటల్ బియ్యం, వంట నూనె, పప్పులు అందజేశారు. అలాగే ఎమ్మార్వో రాజేష్ తో పోన్‌లో మాట్లాడి ప్రభుత్వం తరుపున రావలిసిన తక్షణ సహాయం అందిచాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంచిరి విజయ్, సర్పంచ్ గుగ్గిళ్ళ తుక్కారాం గౌడ్, కిషన్‌మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు దాశెట్టి గణేష్, బిజెపి సీనియర్ నాయకులు లింబ్రాది, తుక్కరెడ్డి, గంగాధర్, రాజ్, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి ఒంటరికాదు, అండగా ఉంటాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఒంటరివారు కాదని, వారికి అండగా ఉంటామని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మునుగోడులో ఎవరు ఎన్నిక కుట్రలు చేసిన కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. రేవంత్‌రెడ్డి అధైర్యపడవద్దని రాజ శేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ఇలాంటి ఇబ్బందులు ఎదురుకొని నిలబడి కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారన్నారు.

జగిత్యాల వార్త

## కేంద్ర రాష్ట్ర పభ్రుత్వాలు వర్గీకరణ పట్ల జాప్యం

### -ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ

మానకొండూర్, ప్రభాతవార్త :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ పట్ట జాప్యం చేస్తున్నాయని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ ఆరోపించారు. బుధవారం మానకొండూరు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో మండల అధ్యక్షుడు తుంగ ఆంజనేయులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకోసం మాదిగలంతా వర్గీకరణ సాధనకోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి మాదిగలు విద్య, ఉద్యోగపరంగా సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా మాదిగలు వెనకబడ్డారన్నారు. వర్గీకరణ కోసం రామచంద్ర కమీషన్ ఉషమేహారా కమీషన్ వేసినప్పటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే ఈ రానున్న వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండు అంజయ్యమాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు మంథని నరేష్ మాదిగ, మోదంపల్లి వైకుంఠం, కొంద్ర వెంకటస్వామి, రాహుల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ తుంగ ఆంజనేయులు

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూరు నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గా మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామానికి చెందిన తుంగ ఆంజనేయులు మాదిగ నియమించినట్లు ఎమ్మార్పీ ఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మానకొండూరు మండల అధ్యక్షునిగా తుంగ ఆంజనేయులు గత కొంతకాలంగా చేస్తున్న సేవలను గుర్తించి నియోజకవర్గ కన్వీనర్ గా నియమిస్తున్నట్లు తెలిపారు. నా నియామకానికి సహకరించిన జిల్లా కన్వీనర్ అనిల్ మాదిగ, జిల్లా, మండల నాయకులకు తుంగ ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యానికి చేరుకోవాలి

### -మానకొండూరు సీఐ రాజ్ కుమార్

మానకొండూర్,ప్రభాతవార్త :



విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని, క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి లక్ష్యానికి చేరుకోవాలని మానకొండూరు సీఐ రాజ్ కుమార్ అన్నారు. బుధవారం మానకొండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్, చట్టాలపై, పోలీస్ విదుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ యువత హింస మార్గాన్ని వదిలి, మత్తు మందులు, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాన్ని పిల్లలు నెరవేర్చాలన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై భాస్కరాచారి, కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరావు, అధ్యాపకులు శరత్ చంద్ర, రమేష్, శ్రీనివాస్, లలిత, సుధారాణి, కిరణ్, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని రద్దు చేయాలి

### జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని రద్దు చేయాలని జగిత్యాల ప్రజల పక్షాన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాసారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకువచ్చేందుకు లక్షలాదిగా ఉత్తరాలు రాయాలని మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ ప్రధాని నరేంద్రమోడీకి ఒక పోస్ట్ కార్డుని రాశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు, చేనేత ఉత్పత్తులపై



ఉన్న 5 శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని, చేనేత కార్మికులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూలేని విధంగా చేనేత ఉత్పత్తులపై పన్ను వేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. స్వాతంత్ర్య ఉద్యమంలో యావత్ భారతజాతిని ఏకతాటిపై నడిపించిన చేనేత వస్త్రాలు పైన పన్ను వేసిన తొలి ప్రధాని మోడీ యేనని విమర్శించారు. దేశంలో రెండో అతిపెద్ద రంగమైన చేనేతపై వెంటనే పన్నును రద్దు చేయా లని చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ పోస్ట్‌కార్డులో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ ఫోరం ఉపాధ్యాక్షులు బొడ్ల జగదీష్, కౌన్సిలర్స్ తోట మల్లి కార్జున్, ముస్కు నారాయణ రెడ్డి, కోరె గంగమల్లు, అల్లే గంగసాగర్, కూతురు రాజేశ్, పిట్టా ధర్మరాజ్, నాయకులు బలే శంకర్, సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్, బద్దం జగన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగంపై 5 శాతం జీఎస్టీ విధించడంపై నిరసన

### గొల్లపల్లి మండల పద్మశాలి సంఘం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖమంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేనేత రంగంపై 5 శాతం జీఎస్టీ విధించడంపై నిరసిస్తూ గొల్లపల్లి మండల పద్మశాలి సంఘం తరపున పోస్ట్‌కార్డ్ ద్వారా మోడీకి లేఖ రాశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షకార్యదర్శులు అంకం భూమయ్య, చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ చేనేత వస్త్రాలు, చేనేత ఉత్పత్తులపై ఉన్న 5 శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని, దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా చేనేత ఉత్పత్తిలపై పన్ను వేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. చందోలి సర్పంచ్ అలిశెట్టి రవీంధర్, రాఘవపట్నం ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య మాట్లా డుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో యావత్ భారత జాతిని ఏకతాటిపై నడిపించిన చేనేత వస్త్రాల పైన పన్ను వేసిన తొలి ప్రధాని మోడీ యేనని విమ ర్శించారు., చేనేత కార్మి కులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాల న్నింటినీ కేంద్ర ప్రభుత్వం రద్దు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సింగిల్ విండో డైరెక్టర్ అంగడి దశరథం, రాపల్లివ మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల కార్మిక శాఖ అధ్యక్షులు సామల వీరస్వామి, చందోలి సింగిల్ విండో డైరెక్టర్ రమేష్, ఆత్మకూర్ పద్మశాలి శాఖ అధ్యక్షులు వంగ నరేంధర్, ఎన గందుల సత్తయ్య, ఒల్లాల శివకుమార్, సాంబారి అర్జున్, గాలి చంద్రయ్య, అంకం రాందాస్, మామి డాల భూమయ్య, దూస రమేష్, గుండేటి సత్యనారాయణ, చౌటపల్లి రఘునందన్, మాజీ పిఎంపీ మండల ప్రధాన కార్యదర్శి అంకం రవి, గొల్లపల్లి యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రికి ఉత్తర్వులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలో బుధవారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రికి ఉత్తరాలు వ్రాశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు దశరథం మాట్లాడుతూ చేనేత వృత్తి వ్యాపారం కాదని, దేశ వారసత్వ సంపదని ఈ కళా సంపదను కాపాడాలని చేనేత పని వారు అందరూ పేదవారాని, వెనుకబడిన తరగతుల వారు గ్రామీణులు చేనేత పరిశ్రమ చేనేత కళాకారుడి నైపుణ్యత, సృజనాత్మతపై ఆధారపడి మనుగడ జీవిస్తుందని తెలిపారు. చేనేతకు వాడే ముడి సరుకులపై చేనేత వస్త్రాలపై ఎలాంటి పన్ను విధించడం లేదని కాని ఇప్పుడు చేనేతకు వాడే ముడి సరుకులపై చేనేత వస్త్రాలపై 5శాతం జిస్టి విధించి దానిని 12శాతంకు పెంచాలనుకోవడం చేనేత కార్మికుల పాలిట ఉరితాడు అవుతుందని తెలిపారు. చేనేత వస్త్రాలపై జిఎస్టిని వెంటనే రద్దు చేయాలని చాప్టర్ 62.63లో ఉన్న చేనేత సంబంధించి వస్త్రాలపై జిఎస్టి తొలగించాలని ప్రధానికి పంపిన ఉత్తరాలలో వ్రాసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు సిరిపురం రవీంధర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సాంబారి శంకర్, మండలాధ్యక్షుడు అయ్యోరి దశరథం, కార్యదర్శి పెంబి మహేంధర్, మోర సతీష్, తోట రాజేష్, సిరిపురం లక్ష్మణ్, ద్యావనపల్లి నర్సయ్య, చంద్రయ్యలు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ (బిఆర్ఎస్) అభ్యర్థి కూనుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకై చండూర్ 7వ వార్డులో ఎమ్మెల్సీ రమణతో టిఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికై టిఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సిద్ధ బాలరాజ్, మల్లాపూర్ ఎంటిసి-1, ఆకుతోట రాజేష్, వెంకటేష్, ఉదయ్, పాల్గొన్నారు.

## మగ్గంపై కాలుపెట్టి పద్మశాలీలను అవమానించిన తూర్పు వరంగల్ ఎమ్మెల్యే

### -పద్మశాలీ నాయకులు సాంబారి ప్రభాకర్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పద్మశాలీల కులదైవమైన మగ్గంపై కాలుపెట్టి అవమానించిన తూర్పు వరంగల్ ఎమ్మెల్యే నన్నపునేని నరేంధర్ వెంటనే పద్మశాలీలకు క్షమాపణలు చెప్పి ముక్కు భూమికి రాయాలని పద్మశాలీ నాయకుడు, మాజీ సర్పంచ్ సాంబారి ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో పద్మశాలీ పట్టణ కుల బాంధవులతో కలిసి నిర్వహించిన సమావేశంలో పద్మశాలి కుల సంఘ నాయకుడు ప్రభాకర్ మాట్లాడుతూ పద్మశాలీ యావత్ కుల బాంధవులను అవమాన పరిచిన ఎమ్మెల్యే నరేంధర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని లేని యెడల ఆయనను ఎమ్మెల్యే సభ్యత్వం నుండి తొలగించాలని, బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పద్మశాలీల తరుపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తండగా అందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పద్మశాలీలను గౌరవించకపోవడం అధికార పార్టీ నాయ కుల దురంహ కారానికి నిదర్శనమని ఇటువంటి సంఘటనలు పరిశీ లించి పద్మశాలీలు మెల్కొవాలని అవమానించిన నాయకులను, పార్టీలను ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. పద్మశాలి పట్టణ నాయకులు సాంబారి ప్రభాకర్, గుంటుక సదాశివ్, గాజంగి సుదర్శన్, జోగ జగదీశ్వర్, ఏనుగందుల హన్మండ్లు, పోతు లక్ష్మణ్, అంబటి జగన్, మోహన్, కుడుకుల రఘు, అజయ్, కుందన్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత

**- సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డి**
**- తంగళపల్లి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్**



*తంగళపల్లి, ప్రభాతవార్త :*

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా తంగళపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫ్లాగ్ డేలో భాగంగా నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్‌మెంట్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు, డయల్ 100, షీ టీం, పోలీసు విధులు, పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, పోలీస్ స్టేషన్ ఆవరణ, ఎస్‌హెచ్‌వో రూమ్, స్టేషన్ రైటర్, లాక్ అప్స్, రిసెప్షన్, ఇంచార్జ్ రూమ్, టెక్ టీం రూమ్, విహెచ్‌ఎఫ్ వైర్లెస్ సెట్ చూపించి పోలీసు అధికారులు నిర్వహిస్తున్న విధులు గురించి విద్యార్థినీ విద్యార్థులకు రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు వివరించారు. పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు రాగానే విచారణ చేసి ఏవిధంగా కేసు నమోదు చేయడం, నిందితులను అరెస్టు చేయడం, కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి కూడా విద్యార్థులకు తెలిపారు. పోలీసులు వినియోగించే ప్రతి ఆయుధం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలు రకాల ఆయుధాలు, వాటి పేర్లు, వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ముఖీద్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, కానిస్టేబుల్స్, విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరుగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

*రామగిరి, అక్టోబర్26, ప్రభాతవార్త*



మండలంలోని ముగ్గురు లబ్దిదారులకు మంజూరైనా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను టీఆర్‌ఎస్, కాంగ్రేస్ నాయకులు ఇరువురు లబ్దిదారులకు వేర్వురుగా పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంకు చెందిన కనవేన సదికి సీఎం సహయనిధి నుంచి మంజూరైనా రూ.14వేల విలువ గల చెక్కు రాజాపూర్ సర్పంచ్ పాశం ఓదేలు యాదవ్ అందివ్వగా, అదే విధంగా ఆదివారంపేట్ గ్రామంకు చెందిన వేపచెట్టు శ్రీకాంత్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైనా రూ.60వేల విలువ గల చెక్కును కాంగ్రేస్ మండల అధ్యక్షులు తోట చంద్రయ్య, అదే విధంగా పన్నూరు గ్రామంకు చెందిన ఉడుత రవికి రూ. 22వేల విలువ గల చెక్కును స్థానిక కాంట్రేస్ ఎంపిటీసీ చిందం మహేష్‌లు ఇరువురు లబ్దిదారులకు వేర్వురుగా అందించారు. ఈ వేర్వురుగా పంపిణీ చేసిన కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులున్నారు.

## 28 కళ్యాణ లక్ష్మి చెక్కుల మంజూరు

*రామగిరి, అక్టోబర్26, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైనవని రామగిరి తాసీల్దార్ రాంమోహన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వారు కళ్యాణ లక్ష్మి పథకంకు అర్హులు కాగా వారు దరఖాస్తులు చేసుకున్నారు. కాగా ప్రభుత్వం నుంచి మంజూరు కావడంతో అవి మంథని డివిజన్ కార్యలయంకు చేరుకొవడంతో బుధవారం రామగిరి మండలంకు చెందిన వారి చెక్కులను రామగిరి తాసీల్దార్‌కు అందాయని ఆయన తెలిపారు.

## రానున్న రోజుల్లో స్టాఫ్ పెంపుకు కృషి చేస్తాం

*రామగిరి, అక్టోబర్26, ప్రభాతవార్త*



మండలంలోని సెంటీనరీకాలనీలో గల సింగరేణి డిస్పెన్సరీలో రానున్న కొద్ది రోజులు డాక్టర్లతో పాటు స్టాఫ్‌ను పెంచడంకు కృషి చేస్తామని డాక్టర్ బివిఎస్ ప్రసాద్‌రావు, డివైస్ సిఎంఒ ఆర్పీ డిస్పెన్సరీ డాక్టర్ శేషగిరిలు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా డిస్పెన్సరీలో 53వ, రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక డిస్పెన్సరీ డాక్టర్ కళ్యాణి చక్రవర్తితో కలిసి డిస్పెన్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంకు సంబంధించిన మొదటి శాఖ ఆరోగ్య శాఖ అని అన్నారు. ఈ శాఖలోని ఉద్యోగులు నిరంతరంగా రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపలాన్నారు. అదే విధంగా రానున్న రోజుల్లో ఆర్జీ3 ఏరియా డిస్పెన్సరీలో పూర్తి స్థాయిలో సేవలందించడంకు డాక్టర్లతో పాటు స్టాఫ్‌ను పెంచడంకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిస్పెన్సరీ సూపర్డేంట్ వెంకటరమణ, ఆర్జీ3 డిస్పెన్సరీ డాక్టర్ ఐశ్వర్యతో పాటు వైద్య సిబ్బందిలున్నారు.

## పోలీస్ ష్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని పోలీసుల విధులు, రిసెప్షనిస్టు, రైటర్, మహిళా విభాగంలో సేవలు, రికార్డులను భద్రపరచడం, ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి ఇలా స్టేషన్‌కు సంబంధించి అన్ని వివరాలను విద్యార్థులకు సూచిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లుతో పాటు స్టేషన్ సిబ్బంది ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈసరి రవీందర్, బుచ్చిరెడ్డి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

*తిమ్మాపూర్, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఓపెన్‌హౌస్‌లో స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్సై ప్రమోద్‌రెడ్డి విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో పనిచేసే హోంగార్డు నుంచి ఎస్సై వరకు పనితీరును వివరించారు. ఎస్‌హెచ్‌ఓ రూం, రైటర్ రూం, సీసీ కెమెరాలు రూం, లాకప్ గడి, గార్డెన్ తోపాటు పోలీస్ స్టేషన్లోని వివిధ అధికారుల గదులను చూపించారు. ఆయుధాల గురించి వివరించారు. విద్యార్థులు సైతం పోలీస్ స్టేషన్ చూడడం ఆనందంగా ఉందని ఎస్సైకి తెలిపారు.

## కుస్థాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

మండలంలోని కుస్థాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిత బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఫౌండేషన్ లిటరసీ సుమేరసి ప్రాజెక్ట్‌లో భాగంగా విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, గణిత భాషా సమర్థ్యాలను, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నునావత్ రాజు, ఉపాధ్యాయులు షాబాజ్, శృతి, సునీత, లహరి, సంజన, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

*ప్రభాతవార్త,గంగాధర*

రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, రైతుల నుండి పతి ధాన్యం గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆరు మండలాల సింగిల్‌విండో చైర్మన్లతో తో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొసైటిద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నందున రైతులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఆరు మండలాల సింగిల్‌విండో చైర్మన్లు పాల్గొన్నారు.

## పదవులకు రాజీనామా చేస్తేనే అబివృద్ధి చేస్తారా ?

**టిపిసిసి అధిదకారప్రతినిధి మేడిపల్లి సత్యం**

*ప్రభాతవార్త,గంగాధర..*



రాష్ట్రంలో అభివృద్ధి జరుగాలంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడమేనా అని టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేస్తే ఆ నియోజకవర్గం అభివృద్ధి చేస్తారా... అని ప్రశ్నించారు. అయితే చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడినందున ఇక్కడి ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటివల వర్షాలకు రోడ్లు దెబ్బతిన్న పట్టించుకునే వారు కరువయ్యారని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టి మండాలధ్యక్షులు పురుమల్ల మనోహర్, నాయకులు రేండ్ల రాజిరెడ్డి, రామిడి రాజిరెడ్డి, చక్రపాణి, కరుణాకర్, శంకర్, ప్రభాకర్, బుచ్చయ్య, తదితరులు ఉన్నారు.

## జ్యోతిష్మతి బీఈడీ కాలేజీలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారీ

*తిమ్మాపూర్,ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని జ్యోతిష్మతి బీఈడీ కళాశాలలో ఛాత్రోపాధ్యాయులు ఇన్నోవేటివ్ టీచింగ్ మెథడ్స్ ఉపయోగించి టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ తయారు చేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా బోధించేలా ఈ మెటీరియల్ తయారు చేశారు. కార్యక్రమంలో ఫోనెమిక్ చార్జ్, లైఫ్ స్కిల్ అండ్ కమ్యునికేటివ్ ఇంగ్లీష్, సేవ్ వాటర్, సేవ్ సేనర్, మొదలగు అంశాలపై టీచింగ్ మెటీరియల్ తయారు చేశారు. స్కూల్లో చదివే పిల్లలకు నూతన ఒరవడి, కొత్త పద్ధతులలో బోదన చేయడం ద్వారా, 3డి మోడల్, బొమ్మలు, ఫ్లెక్సీలు ప్రదర్శించి వారికి వివరించడం ద్వారా విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ప్రిన్సిపాల్ కల్లెం శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల ద్వారా మెటీరియల్‌ను తయారు చేయించి, నందుకు కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## వల్లాల క్రిష్ణహరి సేవలకు గుర్తింపు

### - ఉద్యోగుల సంఘాల నాయకులు బత్తుల భూమయ్య



చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి సామాజిక సేవలకు సరియైన గుర్తింపు లభించిందని ఉద్యోగుల సంఘం నాయకులు లయన్స్ క్లబ్ నాయకులు బత్తుల భూమయ్య అన్నారు. వల్లాల క్రిష్ణహరికి సామాజిక సేవా రంగంలో జాతీయ స్థాయి ఆవార్డు రావడంతో ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా అయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ అవార్డు రావడంతో చొప్పదండి మండలానికి ఒక గుర్తింపు వచ్చిందని అన్నారు. అయన సేవలను మరింత విస్తృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా కోశాధికారి, అక్షర పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, పలువురు నాయకులు పాల్గోన్నారు.

## పెద్దకుర్మపల్లిలో ఆర్థిక అక్షరాస్యత



చొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కరీంనగర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై ఆవగాహాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను ప్రజలకు వివరించారు. వ్యవసాయ భూమి, మార్టిగేజిపై గృహ రుణాలు వ్యాపార రుణాలు, గొర్రెలకు, బర్రెలకు రుణాలు ఇస్తున్నామని తెలిపారు. గ్రామంలో 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వారు ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల లోపు వారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం చేసుకోవాలని సూచించారు. విడిసి చైర్మెన్ తిరుపతి, ఎంపిటిసి కుకట్ల తిరుపతి, చొప్పదండి బ్రాంచి మేనేజర్ శ్రీలత, సూపర్‌వైజర్ చంద్రారెడ్డి, ఎఫ్‌ఎల్‌సి అనిల్‌కుమార్, ఆర్నకొండ సిఇఒ చీకట్ల కుమారస్వామి, పలువురు రైతులు పాల్గోన్నారు.

## కామారెడ్డి నుండి మునుగోడుకు పాదయాత్ర...

### - ముస్తాబాద్‌లో ఎంపీపీ శరత్‌రావు చేయూత

ముస్తాబాద్, ప్రభాతవార్త



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డిపేట్ గ్రామానికి చెందిన తిరుపతి టిఆర్ఎస్ పార్టీపై కేసీఆర్ కేటిఆర్‌పై ఉన్న అభిమానంతో మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారంతో పాటు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఉత్సవాల్లో పాల్గొనడానికి రెడ్డిపేట్ నుండి పాదయాత్రగా బయలుదేరి సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ముస్తాబాద్ మండల కేంద్రానికి చేరుకోగా మండలంలోని టిఆర్ఎస్ పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఈ పాదయాత్రకు మద్దతు తెలిపి ముస్తాబాద్‌లో రాత్రి భోజనంతో పాటు వసతిని ఏర్పాటు చేసిన ఎంపీపీ జనగామ శరత్‌రావుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈరోజు ఇక్కడే బస చేసి ఉదయాన్నే బయలుదేరి మునుగోడు ఎలక్షన్ ప్రచారం ముగిసేలోగా అక్కడికి చేరుకుంటానని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు త్సవాల్లో పాలుపంచుకుంటానని ధీమా వ్యక్తం చేశారు.

## నిబంధనల మేరకే ఇంటి పన్నులు

### - మున్సిపల్ కమీషనర్ శాంతి కుమార్



చొప్పదండి ప్రభాతవార్త

ప్రభుత్వం నిబంధనల మేరకే ఇంటి పన్నులను వసూలు చేస్తున్నామని మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటి పన్నులపై అవగాహాన సమావేశంలో ఆయన మాట్లాడి పన్ను విధించే విధానంపై అవగాహాన కల్పించారు. ప్రభుత్వం రూపోందించిన నిబందనల మేరకే గృహ, వాణిజ్య, వ్యాపార సముదాయాలకు ఇంటిపన్నును విధిస్తున్నామని అన్నారు. గత కొద్ది రోజులుగా ఇంటి పన్ను ఎక్కువ వస్తుందని నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్ని మున్సిపల్ పరిధిలో ఒకే విధంగా పన్నులను వసూలు చేస్తున్నామని అన్నారు. అస్తి విలువలను బట్టి పన్ను విదింపు ఉంటుందని అన్నారు. ఇదిలా ఉండగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ పురపాలక సంఘం ఏర్పడిన తర్వాత అదిక మొత్తంలో ఇంటి పన్నులు వస్తున్నాయని ఆందోళన చెందారు. మేము ఎవరికి వ్యతిరేకం కాదని ప్రభుత్వానికి ఇంటి పన్ను తగ్గించాలని కోరుతూ రోజువారిగా నిరసన తెలుపుతున్నామని అన్నారు. పన్నువిదింపులో సవరణ చేయాలని పన్ను తగ్గించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, కొత్తూరి మహేష్, మున్సిపల్‌మేనేజర్ ప్రశాంత్, జూనియర్ సహాయకులు రవీందర్, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, నాయకులు పెరుమండ్లగంగయ్య గౌడ్, చేపూరి సత్యనారాయణ గౌడ్, కొత్తూరి నరేష్, దండెక్రిష్ణ, నలుమాచు రామకృష్ణ, ఎండి అజ్జు, ఖాజా, మహేశుని మల్లేశం, తదితరులు పాల్గోన్నారు.

## చేనేత వస్త్రాలపై ట్యాక్స్ తగ్గించాలని పోస్టుకార్డు ఉద్యమం



చొప్పదండి ప్రభాతవార్త

చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం పెంచిన ట్యాక్స్‌ను తగ్గించాలని పోస్టుకార్డు ఉద్యమం చేపడుతున్నామని మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య అన్నారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం చేనేత వస్త్రాలపై 7% ట్యాక్స్ పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై మంత్రి కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యం చెపడుతున్నట్లు తెలిపారు. స్వయంగా వైస్ చైర్మెన్ పోస్టు కార్డు రాసి పోస్టు చేశారు. పెంచిన ట్యాంక్స్‌ను తగ్గించకుంటే ఉద్యమాన్ని ఉదృతంచేస్తామని కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. చేనేత వస్త్రాలపై జిఎస్టీ కూడా ఎత్తివేయాలని కోరారు. పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, పద్మశాలి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లాలక్రిష్ణహరి, మండల వస్త్రోత్పత్తి పవర్‌లూం యజమానుల సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎలిగేటి తిరుపతి, దూస రాము, బోగ హరికిషన్, చేనేత కార్మికులు పాల్గోన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. ప్రతాప రామకృష్ణ మాతృమూర్తి సూర్య ఇటీవల మరణించగా, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## ఇంటిపన్నులు తగ్గించాలని పోస్టుకార్డు ఉద్యమం



చొప్పదండి ప్రభాతవార్త

మున్సిపల్‌లో పెరిగిన ఇంటిపన్నులకు నిరసనగా ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి శాఖమంత్రి కెటిఆర్‌కు పోస్టు కార్డు ద్వారా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐక్య కార్యచరణ సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి పోస్టు కార్డు ఉద్యమం ద్వారా ప్రగతి భవన్‌కు చేరేలానిరసన తెలిపాలని అన్నారు. పట్టణ ప్రజలందరూ నేడు పట్టణ స్వచ్చంద బంద్ పాటించి విజయవంతం చేయాలని కోరారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు



గంభీరావుపేట, ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బుధవారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చండూర్ మండలం కొండాపూర్ గ్రామంలో కేకేతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు హమీద్, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, లచ్చయ్య, నర్సింలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఓపెన్ హౌస్ కార్యక్రమం

గంభీరావుపేట, ప్రభాతవార్త




పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారుర. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ బాలికల, బాలుర పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్, లాకప్, ఆయుధాలు, ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జీషీట్ చేసే వరకు ఎలా చేయాలో వివరించారు. ఆపద సమయంలో డయల్ 100 ఎలా కాల్ చేయాలో డెమో కాల్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్, హెడ్ మాస్టర్‌లు గంగారాం, బాల ఎల్లయ్య, ఉపాధ్యాయులు మల్లికార్జున్, ఏఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు

వేములవాడ, ప్రభాతవార్త



వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జి.అన్వేష్ కు మున్సిపల్ చైర్‌పర్సన్ పాలకవర్గం, కో ఆప్షన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పాలకవర్గం కౌన్సిలర్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంగెం సురేష్, పల్లెర్ల సురేందర్, ఎనుగంటి రమ, గందె పద్మ, వేద పండితులు, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పాలనలో దేశాభివృద్ధి శూన్యం

- యూపిఏ హయాంలో అనేక నూతన పథకాలు ప్రారంభం
- యూపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది
- భారతజాతి ఐక్యతను కాపాడేందుకు భారత్ జోడో యాత్ర
- ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే ఆధ్వర్యంలో
- కేంద్ర రాష్ట్రాల్లో అధికారం సాధిస్తాం
- రాహుల్ గాంధీ జోడో యాత్రను విజయవంతం చేయాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలో దేశాభివృద్ధి కుంటు పడిందని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తొలగించడం సరికాదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జీవన్ రెడ్డి మాట్లాడుతూ అధికారకాంక్షతో కులాల పేరిట,మతాల పేరిట జాతిని విచ్చిన్నం చేస్తున్న మతతత్వ శక్తులను అడ్డుకుని,భారత జాతిని ఐక్యం చేసేందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారు.కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత జాతిని ఏకం చేసేందుకు చేపట్టిన భారత్ జోడో యాత్రను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏఐసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జున్ కార్గేకు జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో మల్లికార్జున కార్గే ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పాటు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తామన్నారు.దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన చివరి రక్తం బొట్టు వరకు జాతి ఐక్యత కోసం కృషి చేశారని గుర్తు చేశారు.

**యూపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికార లక్ష్యంతో జాతీయతను విడదీయాలని కుట్రలు కుతంత్రాలు,తమ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు.యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు.యూపిఏ పాలనలో గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టామని,నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఆహార భద్రత చట్టం తీసుకొచ్చామని,పారదర్శకమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం ప్రవేశపెట్టామని ఎమ్మెల్సీ అన్నారు.బిజెపి ప్రభుత్వం మాత్రం యూపిఏ పాలనలోని పథకాలను నిర్వీర్యం చేస్తూ,కుల,మతాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటూ ఉందని ధ్వజమెత్తారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ



**శంకరపట్నం, ప్రభాత వార్త:** చికిత్స కొరకు వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య సేవలను అందించాలని హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులను ఆదేశించారు. బుధవారం శంకరపట్నం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ చందు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రేమ, అనురాగాలతో, మానవత్వంతో వైద్య సేవలు అందించి ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించి వారి గుండెల్లో చిరకాలం నిలవాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేణుగోపాల్, ఫార్మసిస్ట్ మతీన్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- ధాన్యం సేకరణపై అధికారులతో సమావేశం నిర్వహించిన - అదనపు కలెక్టర్ బిఎస్ లత



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ కేంద్రంలో అదనపు కలెక్టర్ బిఎస్.లత వానాకాలం 2022-2023 వరిధాన్యం సేకరణ కమిటీ సభ్యులు పిడి డిఆర్డిఏ,డిసిఓ,డిఏఓ,డిసిఎస్ఓ,డిఎం లతో బుధవారం సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు,హమాలీలు,పిపిసి లలో వరి రాక గురించి చర్చించారు.ప్రస్తుతం 390 కొనుగోలు కేంద్రాలు కాకుండా నూతనంగా వచ్చు సిఫార్సులను పరిశీలించి ఆమోదానికి పంపవలసినదిగా కోరారు.వరిధాన్యం సెంటర్కు వచ్చు క్రమము బట్టి స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.గన్నీ బ్యాగుల సరఫరా,వరిధాన్యం కేటాయింపు కోసం ముందస్తుగా కొనుగోలు కేంద్రాల జాబితాను డిసిఎస్ఓ/డిఎమ్ లకు సమర్పించాలని ఆదేశించారు.వానాకాలం 2022-2023 సీజన్లో వరిధాన్యం సేకరణను సజావుగా నిర్వహించేందుకు కేంద్రాల వారీగా,మండలాల వారీగా,జిల్లాల వారీగా పర్యవేక్షణ అధికారులను ఏర్పాటు చేయాలని,పిపిసి కార్యకర్తలకు చాలా ముందుగానే తగిన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.ఇట్టి సమావేశంలో గ్రామీణ అభివృద్ధి,జగిత్యాల,జిల్లా సహకార అధికారి,జగిత్యాల,జిల్లా వ్యవసాయ అధికారి,జగిత్యాల,జిల్లా పౌరసరఫరాల అధికారి,జగిత్యాల,జిల్లా మేనేజర్ పౌరసరాఫరాల సంస్థ వారు పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్సిఎల్ జాబ్స్ మాఫియాకు అధికారులు సహకరించారా.. ?

- 790 గేట్ పాసులు ఎలా ఇచ్చారు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్) ఉద్యోగాల కుంభ కోణం కోసం ఫ్యాక్టరీ అధికారులు దళారులకు సహకరించారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫ్యాక్టరీలో యూరియా బస్తాలు వ్యాగన్లలో నింపడానికి టెండర్ తీసుకున్న కాంట్రాక్టర్ నుంచి సబ్ కాంట్రాక్టర్ పొందిన ఇద్దరు టిఆర్ఎస్ నాయకులు గుండు రాజు, గోపగాని మోహన్ గౌడ్ ఈ ఇద్దరు ఫైవ్ స్టార్ లాజిస్టిక్స్ కంపెనీ నుంచి అనుమతి పొందారు. అసలు కంపెనీ ఇచ్చిన షెడ్యూల్లో ఎంత మంది కార్మికులు అవసరం అనే అంశాలను దృష్టిలో ఉంచుకని టెండర్ షెడ్యూల్లో ఒకస్పష్టత కూడా ఇస్తారు. అంటే ఆ టెండర్లో ఎంత మంది కార్మికులు అవసరమో అంత మంది కార్మికులను మాత్రమే కాంట్రాక్టర్కు అనుమతి ఇస్తుంది. ఆ అనుమతి ప్రకారమే ఎంత మంది కార్మికులు అవసరం, అంత మంది జాబితాలను చూపించి ఆ నిర్దిష్ట సంఖ్య వరకే గేట్ పాసులు తయారు చేస్తారు. అలా తయారు చేసిన పాసులపై ఆ యూనిట్ అధిపతి (జిఎం) సంతకం చేస్తారు. ఇది భారత ప్రభుత్వ రంగ సంస్థలలో జరిగే గేట్ పాసుల తయారు చేసే పద్ధతి. ఆ అధికారి జారీ చేసిన గేట్ పాసు చూపిస్తేనే ఎవరికైనా ఫ్యాక్టరీలోనికి ప్రవేశ ఉంటుంది. ప్రస్తుతం ఆర్ఎఫ్సిఎల్ కర్మాగారంలో ఇదే పద్ధతి ప్రకారం గేట్ పాస్ చూపిస్తేనే ఫ్యాక్టరీలోనికి ప్రవేశం ఉంటుంది. మరి ఇక్కడ షెడ్యూల్ అవసరాలకు అదనంగా గేట్ పాసులు తయారు చేసినట్లు తెలుస్తోంది. మొత్తం 400 మంది కార్మికులకు అవసరం ఉండగా, అదనంగా మొత్తం 790 మందికి గేట్ పాసులు ఇచ్చినట్లు ఆర్ఎఫ్సిఎల్ బాధితులు బహిరంగంగానే తెలుపుతున్నారు. ఈ గేట్ పాసులు తయారు చేయడానికి సబ్ కాంట్రాక్టర్లు రాజకీయ పలుకుబడి ఉపయోగించారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి కీలకమైన చిన్న చిన్న విషయాలపై సమగ్రమైన విచారణ జరిపించాలని పలువురు రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

## పాఠశాల మౌళిక వసతుల కల్పనకు మన ఊరు మనబడి

- విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రభాతవార్త,గంగాధర:** పాఠశాలల అభివృద్ధి మౌళిక వసతులకోసం మన ఊరు మన బడి కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. గంగాధర మండలం గర్శకుర్తి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గర్శకుర్తి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం 16లక్షల నిధులతో మౌళిక సదూపాయాలు కల్పించ బడుతాయని అన్నారు. కార్యక్రమంలో బాగంగా వంటగదిని ప్రారంభించారు.ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలల స్థాయిలో తీర్చి దిద్దడమే ముఖ్యమంత్రి ఉద్దేశమని అన్నారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కేసిఆర్ కృషి చేస్తున్నారని అనా న్నరు. ప్రతి పేద విద్యార్థికి ఆంగ్ల విద్య అందించాలని సంకల్పంతో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అంగ్ల విద్య ఉండేలా చూస్తున్నామని అన్నారు.పాఠశాల విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు. దేశంలో ఏరాష్ట్ర ంలో లేని విధంగా 958 గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని అన్నారు.పిల్లలకు ఉచిత విద్య ఉచిత హాస్టల్ వసతి కల్పించి ఆదుకుంటూమని అన్నారు.ఒక్కో విద్యార్థిపై 1లక్షా25వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని అన్నారు.విద్యార్థులకు సన్నబియ్యం,వారానికి మూడు సార్లు గుడ్డు,అందిస్తున్నామని అన్నారు.దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్పాస్లు అందిస్తున్నామని అన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు అందిస్తున్నామని అన్నారు.చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ మాట్లాడుతూ విద్యావ్యవస్థను బలోపేతం చేసి ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు.

**అంతర్లీనంగా ఉన్న ఆకలిని బియ్యం అన్నం తీర్చలేదు**

కర్ణాటక రాష్ట్రం సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో రాగి జావా పంపిణీ చేశారు. చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్,, జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్లతో కలిసి పంపిణీ చేశారు. పిల్లలు శరీరక ఎదుగుదలకు,రాగి జావా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల జెడ్పిటిసి పుల్కం అనురాధ, కొడగట్టు దేవాలయం డైరెక్టర్ పుల్కం నర్సయ్య,గ్రామ సర్పంచ్ అలువాల నాగలక్ష్మి తిరుపతి,ఎంపిటిసి తడిగొప్పుల రజిత రమేష్,సింగిల్ విండో చైర్మన్లు,జిల్లా విద్యాశాఖఅధికారి జనార్థన్రావు, మండలాధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన వంశీ



**సారంగాపూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ రేచపల్లి గ్రామానికి చెందిన రెండ్ల వంశీ రాష్ట్ర స్థాయి జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు.ఈ నెల 23న జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి జూనియర్ వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించగా,రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ఆయన అన్నారు.ఈ నెల 28 నుండి 31 వరకు భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వంశీ పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రముఖ దంతవైద్యులు డా.శైలేందర్ రెడ్డి మండల వాలీబాల్ అధ్యక్షులు నూతుల సంజీవ్రెడ్డి,కోచ్ లక్ష్మణ్ నాయక్,నక్క మనోహర్,జడ్పిటిసి మనోహర్రెడ్డి,సర్పంచ్ ఎడమల జయలక్ష్మరెడ్డి,ఎంపిటిసి భుక్యా లావణ్యగంగాధర్ రాథోడ్,గ్రామ ప్రజలు ఆయన ఎంపికకు అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం**

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి నియోజక వర్గంలో ప్రారంభించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు బూర్గుపల్లి తన నివాసంలో బుధవారం ఆరు నియోజక వర్గ మండలాలల సింగిల్‌విండో, మార్కెట్ కమిటి చైర్మెన్‌లు సంబందిత అధికరులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతిదాన్యపుగింజను కొంటామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని



సౌకర్యాలు కల్పించాలని కొనుగోలుకేంద్ర నిర్వహాకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యంను త్వర త్వరగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని అన్నారు. రైతులు దాన్యం ను దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొంది కొనుగోలు సెంటర్ల నిర్వ హాకులకు సహక రించాలని అన్నారు. నియోజక వర్గంలో కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎమైనా సమ స్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కారి స్తానని హామీ ఇచ్చారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయాలి

**- కుంభ కోణంపై విచారణ జరిపించాలని డిమాండ్**

**- బాధితులకు ఒకే దఫా తీసుకున్న మొత్తం చెల్లించాలి**

**- రాష్ట్ర హోంమంత్రికి లేఖ రాసిన ఎంఐఎం పార్టీ**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్) ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు దళారులకు ఇచ్చి మోసపోయిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీకి ఎంఐఎం పార్టీ నాయకులు ఒక లేఖ వ్రాశారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో ఉద్యోగాల కోసం డబ్బులు పెట్టి మోసపోయిన అమాయకకార్మికులకు తమ పార్టీ ఆల్ ఇండియా మజ్లీస్ ఎ ముస్లిమీన్ పార్టీ నాయకులు ఆ లేఖలో సంపూర్ణ మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ పార్టీ నాయకులు మాట్లాడారు. ఎంఐఎం రామగుండం నియోజక వర్గ కమిటీ కోశాధికారి మీర్ జాకీర్ అలీ మాట్లాడుతూ రామగుండం ఎరు వుల ఫ్యాక్టరీ ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాలు పెట్టిస్తామని మాయ గాళ్లు, ప్రజాప్రతినిధుల అండతో పాలక వర్గాల కనుసైగలలో కోట్ల రూపాయలు కుంభ కోణం జరిగిందని, వీటి విష యంలో హోం మంత్రి చొరవ తీసుకొని ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో జరుగుతున్న అవినీతి, అక్ర మాలపై సిబిఐ అధి కారులు విచారణ చేపట్టాలని కోరారు. ఎవరెవరి పాత్ర ఎంత ఉందో నిజాలు తేల్చ డానికి యుద్ధప్రాతి పదికన ఒక కమిటీ నియ మించా లని, రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కొక్కరి దగ్గర తీసుకున్న 12లక్షల రూపాయలు ఒకేసారీ బాధితులకు పూర్తి డబ్బులు చెల్లించి, ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేస్తామనే సాకుతో కొందరు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వ్యవహారం నడిపిస్తూ బాధితుల నోట్లో మట్టి



కొట్టాలని చూస్తున్న ఆ్నరని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు సిబిఐతో విచారణ చేపట్టాలని, బాధితుల డబ్బులు పక్కదారి పట్టకుండా బాధితులకు నేరుగా చేరే విధంగా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారికంగా ఒక కమిటీని నియ మించాలని, లేని పక్షంలో రామగుండం నియోజక వర్గ ఎంఐఎంపార్టీ ఆధ్వర్యంలో బాధితులకు భరోసాగాపోరాటాలు నిర్వ హించ డానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ ఆల్ ఇండియా మజ్లీస్ ఎ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ పార్టీ నాయకులు జాయింట్ సెక్రటరీ సయ్యద్ ఖాదర్ అలీ, జాయింట్ సెక్రటరీ షేక్ హుస్సేన్ బాజీ, సయ్యద్ మోయిన్, ఇబ్రహీం ఖాన్ తదితరులున్నారు.

# కేటిఆర్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను కొనసాగిస్తా

**- ఎంపీపీ శరత్‌రావు**

**- టిఫిన్‌తో పాటు రెండు కోడిగుడ్లను అల్పాహారంగా అందిస్తాం**

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో కేటిఆర్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఎంపీపీ జనగామ శరత్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు నూట ముప్పై మందికి ఉద్యోగ సాధనలో భాగంగా ఫ్రీగా కోచింగ్ ఇప్పించగా కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షల్లో దాదాపు నలభై మంది విద్యార్థులు అర్హత సాధించడంతో ఎంపీపీ జనగామ శరత్‌రావు వారిని అభినందించి మండలంలో కేటిఆర్ ఉచిత కోచింగ్ సెంటర్ ద్వారా కోచింగ్ పొంది సుమారు నలభై మంది విద్యార్థులు అర్హత సాధించడం మాకు చాలా సంతోషాన్ని కలిగించిందని భవిష్యత్తులో జరగబోయే ఫిజికల్ పరీక్షలకు కూడా ఉచిత కోచింగ్ సెంటర్ కొనసాగిస్తానని మీ అందరికీ అల్పాహారంతో పాటు పౌష్టికాహారమైన రెండు కోడిగుడ్లను ఫిట్నెస్ కోసం రోజు అందిస్తామని మండలంలో క్వాలిఫైడ్ అయిన విద్యార్థులందరూ ఈ కేటిఆర్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను వినియోగించుకోవాలని సూచించారు.



**మీరు మాకు దొరకడం అదృష్టం...కృష్ణ విద్యార్థి**

నోటిఫికేషన్ వెలువడగానే ఏ కోచింగ్ సెంటర్ ఎంత ఫీజులు వసూలు చేస్తుందో ఏ హాస్టల్లో ఉండి ఎంత కిరాయి కట్టాలో ఈ మధ్య తరగతి కుటుంబాల్లో చదువు కుందామని ఆసక్తి ఉన్నా కోచింగ్ సెంటర్లలో ఫీజులు కట్టలేక నిరుద్యో గులుగా మిగిలిన వారెందరో ఉన్నారని కానీ సమయంలో మాకు అండగా నిలిచిన ఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బందికి మేము జాబ్ సంపాదించి వారి ఋణం తీర్చుకుంటామని ఇలాంటి నాయకుడు మాకు ఉండడం మా అదృష్టమని కృష్ణ అనే విద్యార్థి భావోద్వేగంతో అన్నారు.

**ఎంపీపీది గొప్ప నిర్ణయం : ఎస్ఐ వెంకటేశ్వర్లు**

మండల కేంద్రంలోని విద్యార్థులు కోచింగ్ సెంటర్‌ల పేరిట పట్నానికి వెళ్లి డబ్బులు దండగ చేసుకోకుండా మధ్యతరగతి విద్యారు ్థలు డబ్బులు లేక తన గోల్‌ను మధ్యలో వదిలేయకుండా అందరికీ అండగా నిలిచి ఉచిత కోచింగ్ సెంటర్‌ను భోజనంతో పాటు ఏర్పాటు చేయడం అభినంది ంచదగిన విషయమని మళ్ళీ ఇప్పుడు అర్హత సాధించిన వారికి తనవంతు సహకారంగా కోచింగ్ సెంటర్‌ను కొనసా గిస్తామని చెప్పడంతో మాపై కూడా బాధ్యత పెరిగిందని పోలీసు వారి తరపున వారికి దేహ ధారుఢ్య పరీక్షలలో కావలసిన ఫిట్నెస్‌ను అందించే ందుకు మా సహకారం అందిస్తామని గతంలో ఏర్పాటు చేసుకున్న గ్రౌండ్ చెరువు నీటిలో మునిగి పోవడంతో తక్షణమే కాలేజీ గ్రౌండ్‌ను చదును చేయించి మొరం పోపిస్తున్నామని రేపటి నుండి క్వాలిఫైడ్ అయిన విద్యార్థులందరూ ఈ కోచింగ్ సెంటర్‌కు హాజరై వినియోగించుకోవాలని విద్యార్థులను కోరారు.



# రూ.399 కే పది లక్షల ప్రమాద జీవిత బీమా

**బీమా అన్నది కుటుంబానికి రక్షణ**

**నామాపూర్ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి**

పెగడపల్లి - ప్రభాతవార్త :



తపాలా శాఖ వారు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా ప్రమాద జీవితా బీమా పథకాన్ని ప్రవేశపెట్టి రూ.399కే పది లక్షల ప్రమాద బీమా పరిహారాన్ని అందిస్తున్నారని ప్రజలు వినియోగించుకోవాలని నామాపూర్ సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం నామాపూర్ గ్రామంలో తపాలా శాఖ అధ్వర్యంలో బీమాపై అవగహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ బీమా అన్నది కుటుంభానికి రక్షణ అని, 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వారు ఇట్టి ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, నాయకులు చిర్ర రమణాకర్, వార్డు సభ్యులు సత్యనారయణ రెడ్డి, పోస్ట్ సిబ్బంది దాసరి అజేయ్, దప్పు అనీల్, వంశీ, వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలోని సమస్యలను పరిష్కారించాలి

**- పట్టణ సభ నిర్వహించి ప్రజల సమస్యలు తెల్సుకోవాలి**

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సి పాలిటి పరిధిలోని ఆస్తి పన్నులపై ప్రజల సమ స్యలను పరిష్కారించాలని అధి కారులకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అదేశాలు జారీ చేశారు. బూర్గు పల్లి ఎమ్మెల్యే తన నివాసంలో బుద వారం చొప్పదండి మున్సి పాలిటిలోని ప్రజల ఆస్తి పన్నులపై ఉన్న సమస్యలు పరిష్కారించాలని కమిషనర్ పాలక వర్గంతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చొప్పదండి పరిధిలో ఉన్న ఆస్తి పన్ను లపై ఉన్న సమస్యలు తెల్సుకుని పరిష్కారించాలని అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఉన్న సమస్యలపై పట్టణ సభ నిర్వహించి సమస్యలు తెల్సుకుని పరిష్కారించాలని అన్నారు. పట్టంలోని వార్డులలో అస్తి పన్నులపై ప్రజలకు ఉన్న అపోహాలను తొలగించి అవసరమైతే రీ సర్వే చేయించాలని అన్నారు. అస్తిపన్నులై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి ప్రజలకు అర్థం అయ్యే విధంగా మున్సిపల్ అధికారులు పాలక వర్గం చొరవ తీసుకోవాలని సూచించారు. మున్సిపల్‌లో ఉన్న సమస్యలపై మున్సిపల్ శాఖమంత్రిదగ్గరకు తీసుకుపోయి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## దూళికట్టలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామపంచాయతీ పరిధిలో కుందేళ్ళ శ్రీనివాస్ ఇంటి నుండి కుందేళ్ళ రాజు ఇంటి వరకు నాలుగు లక్షల 50 వేల సిడిపి నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఎలిగేడు మండల కోఆప్షన్ సభ్యుడు ఖాలీలు మాజీ సర్పంచి పర్శారాములుగౌడ్‌లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు నర్నేని సుధాకర్‌రావు,సింగిల్ విండో డైరెక్టర్ పుల్లారావు భూసారపు రమేష్‌గౌడ్, ఆంజనేయరావు శ్రీనివాసరావు, ఆవుల చంద్రయ్య, మారం మల్లయ్య, దాసరి వెంకటయ్య, గీశ మహేందర్, కుక్కిరాల దామోదర్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎర్ర మల్లేశం,ఎర్ర సంజీవులు పాల్గొన్నారు.

## దళితులందరికీ దళితబంధు అందజేయాలని చేస్తున్న ధర్నాను విజయవంతం చేయాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు జిల్లా వ్యాప్తంగా దళితులందరికీ దళితబంధు అమలు చేయాలని ఈ నెల 31వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తంగళపల్లి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు జిల్లా దళితులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయల దళితబంధును ఇస్తానని హుజురాబాద్‌లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని లక్షలాది దళిత సామాజిక వర్గం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కేటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో 20 వేల దళిత కుటుంబాలు ఉన్నాయని, దళితులందరికీ దళితబంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా దళిత పేదలను దరిద్రం, పేదరికం నుంచి విముక్తి చేయడానికి దళితబంధు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇక్కడ పనిలేక గల్ఫ్ దేశాలకు వలస పోకుండా గ్రామీణ ప్రాంతంలోనే జీవనోపాధి చేసుకోవడానికి కేసీఆర్ ఇచ్చే దళితబంధు ఉపయోగపడుతుందని అన్నారు. కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీ మేరకు దళితుందరికీ దళితబంధు ఇవ్వడం లేదు కాబట్టి ఈ నెల 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో దళితులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, సిపిఐ మండల కార్యదర్శి మంచికట్ల రమేష్, సిపిఐ నాయకులు నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్‌గాంధీ పాదయాత్ర కమిటీ సభ్యులుగా చందుర్తి జడ్పిటిసి

*చందుర్తి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ గురువారం నుండి చేపట్టే పాదయాత్ర కమిటీ సభ్యులుగా చందుర్తి జడ్పిటిసి నాగం



కుమార్ నియామకమయ్యారు. రాహుల్ గాంధీ పాదయాత్ర అకామిడేషన్ కమిటీ సభ్యులుగా 27 మందితో కమిటీని వేయగా ఇందులో చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ సిరిసిల్ల నుంచి నియామకం అయ్యారు. రాహుల్ గాంధీ పాదయాత్ర విజయవంతం కోసం హైదరాబాద్ గాంధీభవన్‌లో మమాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు అధ్యక్షతన అకామిడేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్ మాట్లాడుతూ 12 రోజుల పాటు తెలంగాణలో జరిగే రాహుల్‌గాంధీ పాదయాత్ర విజయవంతం కోసం తనను రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి అకామిడేషన్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి రాహుల్ పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## పద్మశాలీలను కించపరిచిన ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

*చందుర్తి, ప్రభాతవార్త :*

మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా చౌటపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వరంగల్ ఎమ్మెల్యే నరేందర్ పద్మశాలి నేత కార్మికుడు సత్యం ఇంటిలో ప్రచారం చేస్తూ మా కులదైవమైన మగ్గం మీద దురహంకారంతో కాలు పెట్టిన ఎమ్మెల్యే నరేందర్ పద్మశాలీలకు క్షమాపణ చెప్పాలని చందుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కుల వృత్తుల వారు చేసే పనికి ముందు యంత్రాలకు మొక్కడం జరుగుతుందని ఇలాంటి కులవృత్తి మర మగ్గం మీద ఎమ్మెల్యే కాలు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ సంఘటనను ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. వెంటనే ఎమ్మెల్యే నరేందర్ పద్మశాలిలకు క్షమాపణ చెప్పాలని లేకపోతే పద్మశాలీల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాజుల సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్, చిలుక బాబు, వేముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఎన్నికల ప్రచారంలో సిరిసిల్ల యువజన కాంగ్రెస్ నాయకులు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు సిరిసిల్ల యువజన కాంగ్రెస్ నాయకులు మునుగోడు ఎన్నికల ప్రచారానికి తరలివెళ్లారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కేకే మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మద్దతుగా చండూర్ మండలం కొండాపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇక్కడ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, వీర్నపల్లి మండల అధ్యక్షుడు బొంగు తిరుపతి, ఆరెపల్లి బాలు, ఎడ్ల తిరుపతి, భాను, వినోద్ తదితరులు ఉన్నారు.

## పోస్ట్ ఆఫీస్ ప్రమాద భీమాను సద్వినియోగం చేసుకోవాలి

*చందుర్తి, ప్రభాతవార్త :*

పోస్ట్ ఆఫీసు ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సురక్షక ప్రమాద భీమాను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి మండలం మూడపల్లి గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు అన్నారు. మూడపల్లి గ్రామంలో రైతు వేదికలో బుధవారం 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలలోపు వారికి ప్రమాద భీమా ఇన్సూరెన్స్ చేయించారు. ప్రతిఒక్కరూ 399 రూపాయలు చెల్లించి 10 లక్షల ప్రమాద భీమా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సిబ్బంది, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

*వేములవాడరూరల్, ప్రభాతవార్త :*

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్




పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం జరిగే వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ నిర్వహించి విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే కార్యకలాపాలు ముఖ్యంగా రిసెప్షన్, రికార్డ్సు, టెక్నాలజీ, వైర్‌లెస్ సెట్, స్టేషన్ రైటర్, సెక్షన్ ఇంచార్జి, బ్లూ కోల్ట్స్, డయల్ 100 విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌లు లక్‌పతి, మల్లయ్య, కానిస్టేబుల్‌లు శంకర్, రాజశేఖర్, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

*చందుర్తి, ప్రభాతవార్త :*



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పోలీసులు విధులు, నేరాలు జరిగినప్పుడు కేసులు నమోదు చేసే పద్ధతి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ గ్రామంలో ప్రతి గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి కోసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయవం కోసం తంగళపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన జక్కుల నాగరాజు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను నాగరాజు కోరుతున్నారు.



# కలవర పెడుతున్న కంటి కలక...!!!

**-- కళ్ళకు వ్యాపిస్తున్న కంటి కలక వైరస్**

**-- ఇళ్ళకే పరిమితమవుతున్న జనం**

*మల్యాల, ప్రభాత వార్త:*

ఇప్పటి దాకా సీజనల్ వ్యాధులు ప్రతి ఇంట జ్వరాల బారిన పడిన బాధితులు, డెంగ్యూ కేసులు వంటి వ్యాధులకు తోడు తాజాగా కంటి కలక వైరస్ ప్రజల్ని కలవరపెడుతుంది. కంటి కలక వల్ల కళ్ళు ఎర్రబడి కంటి రెప్పలు తెరవకుండా వాపుతో పాటు జ్వరం వంటి లక్షణాలతో పలువురు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. మల్యాల మండలంలో పలు గ్రామాలలో వైరస్ బారిన పడి కంటి కలక వల్ల బాధితులు పల్లెల్లో ప్రైవేట్ వైద్యులను ఆశ్రయిస్తున్నారు. ప్రతి గ్రామంలో సుమారు 10 నుండి 20 మందికి పైగానే ఈ వైరస్ బారిన పడడంతో వారి వల్ల ఇతరులకు కూడా వైరస్ సోకి కంటి కలకల వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పలువురు ఆందోళన చెంతున్నారు. ఇప్పటికే అనేక మంది బయట తిరగడంతో మరింత వ్యాప్తి చెందడం ఫలితంగా కండ్ల కలక వల్ల అనేక మంది ఇబ్బందుల పాలు అవుతున్నారని సమాచారం, కాగా వాతావరణం మార్పులు మూలంగా చలితో పాటు దుమ్ముతో వైరస్ మరింత వేగంగా వ్యాప్తి చెందుతుందని పలువరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే జలుబు, జ్వరాలు, డెంగ్యూ వ్యాధులతో అనేక మంది ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుండగా మళ్ళీ కంటి కలకల వైరస్ ఆందోళన కలిగిస్తోంది. కళ్ళకు చూపిన ఈ వైరస్ వల్ల కంటిచూపు తో పాటు వైరస్ లక్షణాల వల్ల జ్వరం, తల నొప్పితో పాటు కళ్ళ వాపు, నీరు కారడం వంటి సమస్యల వల్ల రోగులు తమకు తోచిన విధంగా వైద్యం చేసుకోవడం వల్ల ఈ వ్యాధీ సకాలంలో నివారణ కావడం లేదన్న అభిప్రాయం కూడా ఉంది. కంటికి గాలి, దుమ్ముతో వచ్చే వైరస్ సోకకుండా కళ్ళజోడుతో సురక్షితంగా కాపాడుకోవాల్సి న అవసరం ఉందని వైద్యులు అంటున్నారు. ఈ వ్యాధీ బారిన పడ్డ వారు కొందరు చికిత్స పొందుతూ ఇంటికి పరిమితం అయిపోతున్నారు. అంతేకాకుండా ఒకరి వల్ల ఒకరికి వైరస్ వల్ల వ్యాపించే ఈ కంటి కలక పలు కుటుంబాల్లో కలవరపెడుతుంది. ఈ వ్యాధీ బారిన పడ్డవారు వెంటనే వైద్యులను సంప్రదించి వారు సలహాలు, చికిత్స ను వెంటనే ప్రారంభించితే వ్యాధీ వ్యాప్తి చెందకుండా ఉంటుందని, అందువల్ల ప్రభుత్వం యంత్రాంగం ఇప్పటికైనా కంటి కలక వైరస్ విస్తృతంగా వ్యాప్తి చెందక ముందే సహాయక వైద్య చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 25116 విరాళం అందజేసిన చిటికెన విద్యాసాగర్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో చాళుక్యుల కాలంలో సుమారు 1100 సంవత్సరాల క్రితం చాళుక్య రాజు నిర్మించినటువంటి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం పూజలు లేకుండా పూర్తిగా



శిథిలమై, నిరుపయోగంగా ఉండడం వలన కాలనీవాసులు, కొంత మంది యువకులు ముందుకు వచ్చి జీర్ణోద్ధరణ కార్యక్రమంలో అనంతరం, నూతన ఆలయానికి భూమి పూజ చేసి నిర్మాణం పూర్తి దశలో ఉన్నందున స్వామివారి అనుగ్రహం పొందిన భక్తులు విరాళం అందించడం జరుగుతున్నది. జమ్మికుంట మండలంలోని పూర్వం విజయగిరి ఇప్పుడు (బిజిగిరిషరీఫ్) గ్రామానికి చెందిన చిటికెన విద్యాసాగర్ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా రూ. 25116 బుధవారం విరాళంగా అందించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు, ఇదివరకు నిర్మాణం సంబంధించిన దాతలు అందరికి పేరు పేరునా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి హనుమాన్ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కార్యనిర్వాహణ కార్యదర్శి ఆకుల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ కార్యదర్శి ఆకుల రాజేందర్, భక్తులు దిడ్డి నరేందర్ పాల్గొన్నారు.

# దళిత బంధు లబ్ధిదారులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి రాములు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

దళిత బంధు లబ్ధిదారులను మోసం చేస్తున్న వారిపై జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి రాములు కోరారు. జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ రైతు సంఘం భవనంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి రాములు మాట్లాడుతూ... దళిత బంధు ద్వారా బర్రెల యూనిట్లు పెట్టుకున్నా లబ్ధిదారులను మోసం చేస్తున్న ముల్కనూర్ పాల డెయిరీ, విజయ పాల డెయిరీ, కరీంనగర్ డెయిరీ, నాగార్జున పాల డెయిరీ, పశువుల డాక్టర్లు వీరిపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు ద్వారా బర్రెల యూనిట్లను పెట్టుకుని ఉపాధీ దొరుకుతుందని ఆశ పడ్డ నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న పశువుల డాక్టర్లు పాలడైరీ వాళ్ళు వేరే రాష్ట్రం పోయి నాలుగు రోజులు బర్రెలను పర్యవేక్షించి మన రాష్ట్ర వాతావరణానికి ఈ బర్లు 10 లీటర్ల పాలు ఇస్తాయని నమ్మబలికి ఒక్కొక్క బర్రెకు లక్ష రూపాయల చొప్పున వెచ్చించి లబ్ధిదారులను కొనే విధంగా చేశారని, బర్రెలను రాష్ట్రానికి లబ్ధిదారులు తీసుకుని వచ్చారు.



వచ్చిన తర్వాత వాటికి ఇక్కడి వాతావరణం పడక బర్రెలు పాలు తక్కువ ఇస్తున్నాయని, గడ్డి మేస్త లేవని, చావు బ్రతుకుల మీద కొట్టు మిట్టాడుతున్నాయని, లబ్ధిదారులు అమ్మబోతే 20, 30వేల రూపాయలకు అమ్ముడుపోతాయని, అంతకు మించి రావని మీరు మోసపోయారని మధ్య దళారులు అంటున్నారు. పశువుల డాక్టర్లు పాలడైరీ వారు మమ్ములను మోసం చేశారని లబోదిబోమని బోరును విలపిస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి పాలడైరీ వాళ్ళపై పశువుల డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# దళిత బంధుతో దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-- జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం**

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

దళితులు దళిత బంధును సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు.



జమ్మికుంట మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల వసంత దళిత బంధు పథకం ద్వారా వచ్చిన సూపర్ మార్కెట్ జమ్మికుంట జడ్పి టిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం ముఖ్య అతిథులుగా పాల్గొని సూపర్ మార్కెట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... భారతదేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని పథకాన్ని దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ దళితులందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా దళిత కుటుంబాలలో ఆర్థికంగా ఎదగాలని వారు కోరారు. దళిత బంధు పథకం ఇప్పటికే 80 శాతం పూర్తియిందని గుర్తు చేశారు. మిగతా రాని వారు కూడా త్వరలో ఈ పథకం చేకూరుతుందని వారు వివరించారు. దళిత బంధు ద్వారా ఎంతో మంది దళిత కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరపల్లి సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్, కుమార్, శ్యామ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం, శరీర అవయవదానం చేయుటకు ఏకగ్రీవ తీర్మానం చేసిన గ్రామస్థులు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం అబ్బిడిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ ఓజ్జా కోమలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గం కలిసి గ్రామ ప్రజలకు గ్రామ సభ నిర్వహించారు. ముఖ్యంగా లక్షలాది మంది చూపులేక చీకటి జీవితాలను అనుభవిస్తున్నారని, అవయవాలు దెబ్బతిని దొరకక అనేక మంది అర్ధాంతరంగా మరణిస్తున్నారని, పార్థివ దేహాల కొరతతో భావి వైద్యుల విద్యకు అంతరాయం కలుగుతుందని, గత కొన్నేళ్ళుగా సదాశయ ఫౌండేషన్, తెలంగాణ నేత్రదాన శరీర అవయవదాతల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ప్రచారం ద్వారా తెలుసుకున్నారు. ఈ పరిస్థితి అర్థం చేసుకుని బుధవారం గ్రామస్థుల మధ్య గ్రామసభ నిర్వహించి, కార్నియల్ అంధత్వ రహిత తెలంగాణ ధ్యేయంగా గ్రామంలో మరణించిన ప్రతి వ్యక్తి నేత్రదానం చేయాలని, వీలును బట్టి అవయవ, శరీర దానానికి పూనుకోవాలని గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సర్పంచ్ కోమలత శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈ నిర్ణయం ఇతరులకు తెలిస్తే మరెంతో మంది ముందుకు వస్తారనే విశ్వాసంతో ఈ తీర్మానం ప్రతిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఇచ్చుట తీర్మానం చేయడమైనదని, గ్రామంలో నేత్ర, అవయవ, శరీర దానాలు చేయుటకు సదాశయ ఫౌండేషన్ వారి సహకారంతో ముందుకు నడవాలని నిర్ణయం తీసుకుందామన్నారు. జిల్లా అధ్యక్షులు భీష్మచారి మాట్లాడుతూ... గ్రామ సభలో నేత్రదానం, శరీర అవయవదానం చేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం ఇది తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి అని, ఆ గ్రామ సర్పంచ్‌కి, పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎండి. హసిన్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ బాధ్యులు డాక్టర్ భీష్మాచారి, ఇప్పనపల్లిని వెంకటేశ్వర్లు, కొండ్ర వేణు, కరుణాకర్ రెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# పాపయ్య పల్లి ఉప సర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాసం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామ ఉప సర్పంచ్ వైద్యపల్లి కవితపై పెట్టిన అవిశ్వాస తీర్మానం బుధవారం నెగ్గింది. జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, తహశీల్దార్ రాజేశ్వరి సమక్షంలో గ్రామ సర్పంచ్ వజ్జెపల్లి ఆగయ్య అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గతంలో ఉప సర్పంచ్ వజ్జపల్లి కవితపై అవిశ్వాసం ప్రకటిస్తూ గత నెల 5న జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్‌కు సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు ఫిర్యాదు అందజేశారు. ఈ మేరకు బుధవారం జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమక్షంలో ఉప సర్పంచ్ కవితపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు స్వరూప, సరోజన, రాము, సంజీవ రావు, స్రవంతి హాజరయ్యారు. 8 మంది వార్డు సభ్యులకు గాను ఏడుగురు వార్డు సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఉప సర్పంచ్ కవితపై పెట్టిన అవిశ్వాస తీర్మానం గురించి అధికారులు, వార్డు సభ్యులకు వివరించారు. అందులో ఉప సర్పంచ్ పదవి నుంచి కవిత ను తొలగించాలని ఏడుగురు వార్డు సభ్యులు తీర్మానం చేస్తూ చేతులు పైకి ఎత్తారు. మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు ఉప సర్పంచ్‌గా కొనసాగిన కవితను పదవి నుంచి తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. నూతన ఉప సర్పంచ్ ఎన్నిక కోసం మరో తేదిని ఉన్నతాధికారులు ఖరారు చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి జకనపల్లి రాజేందర్ తల్లి లక్ష్మి గుండెపోటుతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొరండ్ల నరేందర్ రెడ్డి బుధవారం కోహెడ మండలం రామచంద్రపురం గ్రామానికి వెళ్ళి కార్యదర్శి రాజేందర్‌ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి సూపర్‌వైజర్లు శ్రీదేవి, సిబ్బంది సత్యం, మధు పాల్గొన్నారు.





## ఆదిలాబాద్ వార్త

# చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి

**★ ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో కాకతీయ యూనివర్సిటీలో భాగంగా ఉన్న ఆదిలాబాద్ జోన్ పరిధిలోని ఇంటర్, డిగ్రీ కళాశాల క్రికెట్ టోర్నమెంట్ (మెన్)ను ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈటోర్నమెంట్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన ఇంటర్ డిగ్రీ విద్యార్థులతో కూడిన 10 టీమ్‌లు ఈనెల 26న నుంచి 29వ తేదీ వరకు నిర్వహించబడుతాయన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఆదిలాబాద్ జిల్లా టీంగా ఏర్పాటు చేసిన ఖమ్మం జిల్లాలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి తదుపరి క్రీడను కొనసాగిస్తారని తెలియజేశారు. ఈసందర్భంగా కాసేపు సరదాగా బ్యాటింగ్ చేసి మొదటి మ్యాచ్‌లోని ఇరు జట్ల కెప్టెన్లతో టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పార్థసారథి, టీటీడబ్ల్యూఆర్ డీసీ కళాశాల ప్రిన్సిపాల్, డీడీలు అనిత, సందీప్ పాల్గొన్నారు.

# దండారీ ఉత్సవాల్లో సందడి చేసిన ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఆదివాసీల సంస్కృతితోనే నేటి సంస్కృతి సాంప్రదాయాలలో స్ఫూర్తి పొందడం జరుగుతుందని నాటి నుంచి నేటి వరకు గిరిజన గ్రామాల్లో వారి సంస్కృతులు , సాంప్రదాయాలు స్ఫూర్తిదాయకంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. సోమవారం దండారి ఉత్సవాలలో భాగంగా దీపావళి దండారీ పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా రూరల్ మండలంలోని గిరిజన గ్రామాలలో ఏర్పాటు చేసిన దీపావళి దండారీ ఉత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొని ఆదివాసీ గిరిజనులతో కలిసి దండారీ ఉత్సవాలలో కోలాలు చేత పట్టుకొని నెమలి పించం ధరించి వారితో కలిసి సందడి చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మణ్ మెట్టు ప్రహ్లాద్, ఎంపీపీ గండ్రత్ రమేశ్, మండల అధ్యక్షుడు కొడప సోనేరావు, లక్ష్మి జగదీష్, జిట్టరమేశ్, సర్పంచులు కుర్ర శ్రీనివాస్, పెందూర్ గంగారాం, చందర్, మోతిరాం, గెడం రాము, కనక రమణ, ఎంపీటీసీ బిక్కి గంగాధర్, ఆరే నరేష్ పాల్గొన్నారు.

# ముగిసిన దండారీ ఉత్సవాలు



సిరికొండ, ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజనులకు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని సిరికొండ సర్పంచ్ నర్మద పెంటన్న, ఎంపీటీసీ పర్వీన్ లతీఫ్ అన్నారు. బుధవారం సిరికొండ మండల కేంద్రంలోని జాకిగూడర్, కోసుపటేల్‌గూడ, రిమ్మ, తిమ్మాపూర్, రాయిగూడ, కుంటగూడా, పాలవాగు, కన్నాపూర్, సుంకిడి, ముత్యాపేట్‌లలో దండారీ ఉత్సవాలు ముగిశాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనులకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు హైదరాబాద్‌లో కుమురంభీం, ఆదివాసీ భవన్ నిర్మించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గుస్సాడీ ఉత్సవాల కోసం ప్రతి గ్రామానికి రూ.10వేల చొప్పున అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రంజాని, సిరికొండ సిరి సంపదలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు మల్లారెడ్డి, సామాజిక కార్యకర్త గుగ్గిల్ల స్వామి, వార్డుమెంబర్ రాజు, జ్యోతిరామ్, ప్రభుత్వ పాఠశాల చైర్మన్ లక్ష్మణ్, సిరికొండ నాయకులు ప్రభాకర్ పటేల్ గంగన్న, రాజు, మూస ఇస్తారి, కృష్ణయ్య, అశోక్, ముజావిద్ పాల్గొన్నారు.







# దాతను సన్మానించిన నేరడిగొండ గ్రామస్తులు

నేరడిగొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల భవనానికి విరాళాన్ని ఇచ్చిన దాత సీబీఆర్ ప్రసాద్‌ను గ్రామస్తులు, శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాల కమిటీ సభ్యులు సన్మానించారు. ఈసందర్భంగా సీబీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి తాను ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నానని చెప్పారు. తాను ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో పదవులను చేపట్టి అక్కడితో సంతృప్తి చెందక తన ఉద్యోగానికి రాజీనామా చేసి సొంతంగా పౌల్ట్రీ ఫారం వ్యాపారాన్ని ప్రారంభించి కొంత మందికి ఉపాధిని కల్పించారు. అతి తక్కువ సమయంలో తన వ్యాపారంలో తారా స్థాయికి చేరుకున్నారని, దేశానికి ఏదో విధంగా సేవ చేయాలనే ఉద్దేశంతో తన ఆస్తిలో 75శాతాన్ని విరాళంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను, దేశ భక్తిని పెంపొందించాలని అనేక విద్యా సంస్థలకు విరాళాలను ఇచ్చానని, నేరడిగొండ గ్రామంలో కూడా శిశు మందిరం భవన నిర్మాణానికై తనవంతు సహాయాన్ని అందించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటరమణ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో వార్డు నెంబర్ 49 భుక్తాపూర్‌లో గల గౌట్ ప్రైమరీ హై స్కూల్‌ను బుధవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ స్థానిక కౌన్సిలర్ ప్రకాష్‌తో కలిసి సందర్శించారు. అనంతరం రూ.20లక్షల రూపాయలతో ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులను కల్పిస్తూ ఏర్పాట్లను పూర్తి చేశారు. అందులో భాగంగానే స్కూల్‌ని సందర్శించి తరగతి గదులతో పాటు టాయిలెట్, బాత్రుంల సౌకర్యంతో పాటు తాగునీటి ఏర్పాట్లు, ప్రహారిగోడ పనులను పరిశీలించారు.



# రూ.4లక్షల దండారీ చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న దృశ్యం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

దీపావళి పండుగలో భాగంగా 10రోజుల పాటు ఆదివాసులు గుస్సాడీగా మారి ఆదివాసీ గ్రామాలలో ఎంతగానో పూజిస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆదివాసీ గ్రామాలకు ఒక్కొక్క గ్రామానికి రూ.10వేలు చొప్పులన పంపిణీ చేస్తారు. ఇందులో భాగంగా తలమడుగు మండలంలోని పున్నగూడ గ్రామంలో బుధవార రోజు ఐటీడీఏ చైర్మన్ లక్కేరావు తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డిలు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆదివాసీ గిరిజన 40 దండోరాలకు ప్రభుత్వం ద్వారా రూ.4లక్షల రూపాయలను వారి చేతుల మీదుగా ఆయా గ్రామాల పటేల్‌లకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గణేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దివ్యమాదవ్, ఝరి సర్పంచ్ రఘు, వివిధ గ్రామాల సర్పంచులు పటేలు, ఆదివాసులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త**

సైబర్ నేరాలపై విద్యార్థులు తగిన అవగాహన కల్గి ఉండాలని షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్, హతు ఎస్ఐ సత్తార్‌లు అన్నారు. బుధవారం కుమ్రం భీం జిల్లా ఎస్పీ కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ ఈస్‌గాం నెం. 12 పాఠశాల, పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ (బాలుర) పాఠశాల, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికల) గన్నారం పాఠశాలల విద్యార్థులకు షీటీం, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్, హతు ఎస్ఐ సత్తార్, కానిస్టేబుల్ రమేష్, షీటీం కానిస్టేబుల్ రమాదేవిలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్‌నేరాలు పెరుగుతున్నాయని, సైబర్ నేరస్థులు తమ పంతా మారుస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయమై విద్యార్థుల తమ పెద్దలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్ లాటరీ తగిలిందంటూ ఆకర్షణీయమైన మోసాలకు పాల్పడుతున్నారని, ఎలాంటి లింకులను ఓపెన్ చేయవద్దని చెప్పారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వొద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు పాటు సంబంధిత బ్యాంకులకు సమాచారం అందించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే సమాచారం ఇవ్వొద్దని, అన్నారు. బాలికలపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవరిస్తే , అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని అదే విధంగా క్యూఆర్ కోడ్ ద్వారా లేదా షీటీ జిల్లా నెం. 8333986783కు కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త



అవగాహన కల్పిస్తున్న షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్, హతు ఎస్ఐ సత్తార్



పాల్గొన్న విద్యార్థులు

## మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట



**ముథోల్,ప్రభాతవార్త**

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ముథోల్ ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్ అన్నారు. బుధవారం ముథోల్‌లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలు పంపిణీ చేశారు. చెరువులో చే పిల్లలను వదలాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 74 చెరువులకు 3 లక్షల 49 వేల చేపపిల్లలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మత్స్య సంపదను పెంపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేస్‌బాబు, సుమలత, సర్పంచ్, వెంకటాపూర్ రాజేందర్, ఎంపిటిసి దేవోజి భూమేష్, ఉప సర్పంచ్ సంజీవ్, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, మత్స్యశాఖ సిబ్బంది దామోదర్, రాజేందర్, గోవర్ధన్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రవికుమార్, మరిబా, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం సర్వే



**లక్ష్మణచందా,ప్రభాతవార్త**

మండలంలోని బుధవారం రోజున ఉపాధిహామి పథకం 2033-24 సంవత్సరానికి సంబంధించి ప్లానింగ్ గ్రామ సభ లక్ష్మణచందా, చింతలచందా, బాబాపూర్ గ్రామ పంచాయతీలలో పనుల ఎంపిక లేబర్ బడ్జెట్ ప్రయాణిక తయారు చేయుటకు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడ్వల పద్మ రమేష్, జడ్పిటిసి ఒస రాజేశ్వర్ ఆయా గ్రామాల సర్పంచ్‌లు సురగంటి ముత్యంరెడ్డి, శ్రీవిద్య, రాజమణి, ప్రభాకర్, ఎంపిడిఓ శేఖర్, కో ఆప్షన్ మెంబర్ యం.పి.ఓ నసిరోద్దీన్, ఏపీఓ ప్రమిల, టీఏలు, పంచాయతీ కార్యదర్శి ఎఫ్ఏలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చి మరమ్మతులు

**ముథోల్,ప్రభాతవార్త**

ముథోల్ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గన్నోర,రువ్వి, కీర్గల్ కె, అష్ట, విట్టోలి తాండ గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గంలో గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం అష్ట గ్రామానికి చెందిన రావుల శ్రీనివాస్ సేవాభావంతో తన సొంత ఖర్చుతో గుంతలు పూడ్చి మొరం వేసి మరమ్మతులు చేయించారు. ఆయనను గ్రామస్థులు అభినందించారు.



## విద్యార్థుల తెలంగాణ వంటల ప్రదర్శన

**నిర్మల్ అర్బన్, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం విద్యార్థులు తెలంగాన వంటల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ ఇళ్లలో వంటలు తయారు చేసుకొని వచ్చి పాఠశాలలో ప్రదర్శనగా పెట్టారు. ఉపాధ్యాయులు, అతిథులుగా ఈ వంటకు రుచి చూస్తూ కొనుక్కున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ జగతి రెడ్డి, పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డీజీఎం లక్ష్మణ్, ఆర్ఐ, తదితరులు పాల్గొన్నారు.



## జీవో నెం.37ను ఉపసంహరించుకోవాలి



**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల ఫీజులను పెంచుతూ విడుదల చేసిన జీవోనెం 37ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో డీఆర్ఓ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల బోధన, ఉపకార వేతనాలు చెల్లించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, ఇతర వృత్తి విద్యాకోర్సులకు సంబంధించిన విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించడం లేదని, 2021-22 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ, బీసి, మైనార్టీ విద్యార్థుల బోధన ఉపకార వేతనాలు 2700 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం బోధన, ఉపకార వేతనాలు చెల్లించడంతో పాటు జీవో నెం 37ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐవైఎఫ్ నాయకులు వికాష్, గణేష్, తదితరులు ఉన్నారు.

# నకిలీ విద్యార్థి సంఘాల నాయకులపై చర్య తీసుకోవాలి

**- ఏసీపీ, డీఈఓలను కలిసిన ట్రస్మా బృందం**



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

నకిలీ విద్యార్థి సంఘాలు చేస్తున్న ఆగడాలను అరికట్టాలని ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా ఆధ్వర్యంలో సుమారు 40 మంది కరస్పాండెంట్లతో మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి గారిని మరియు విద్యారంగ సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు గారిని కలవడం జరిగింది. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లాలో నకిలీ విద్యార్థి సంఘాల పేరుతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను బెదిరిస్తూ, వేదిస్తూ, బ్లాక్మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని, విద్యాభ్యాసన సరిగా జరగనివ్వడం లేదని అన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మాపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే సమాజానికి తప్పుడు సంకేతం వెళ్ళి దేశ భవిష్యత్తుకు ఆటంకం కలుగుతుందని ఇలాంటి నకిలీ విద్యార్థి సంఘాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడానికి సమాజంలో చీడపురుగుల్లా తయారయ్యారని, కావున ఇలాంటి నకిలీ విద్యార్థి సంఘాలపై చర్య తీసుకోవాలని ఏసీపీ గారిని కోరడమైనది. జిల్లాలోని విద్యాసంస్థల యజమాన్యాల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడినందుకుగాను వారిపై ట్రస్మా జిల్లా సంఘం తరపున అందరి కరస్పాండెంట్ల పక్షాన పరువునష్టం దావా వేస్తున్నామని తెలిపారు. తదనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి, విద్యార్థి సంఘాల గురించి అదే విధంగా ప్రతి సంవత్సరం డిసిఈబి ప్రశ్నపత్రాలు లీక్ అవుతున్నాయని, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కోశాధికారి సురభిశరత్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి పద్మ చరణ్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గోవతి సత్తయ్య, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి కొమ్ము దుర్గాప్రసాద్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్‌రావు, మోహన్ వర్మ, సాదిక్ భాష, అహ్మద్‌ఖాన్, సాదిక్, శేఖర్, భాగ్యలక్ష్మి, నస్పూర్ మండలం నుండి మండల అధ్యక్షురాలు సబిహాసుల్తానా, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ పెంచాల శ్రీధర్, మందమర్రి మండలం నుండి పట్టణ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి ఉప్పలయ్య, మాధవన్, దండెపల్లి మండలం నుండి మండల అధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి రాజలింగయ్య, కోశాధికారి మల్లేష్ జన్నారం మండలం నుంచి సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి





**- డిఎంహెచ్ఓ డాక్టర్ సుబ్బారాయుడు**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

బుధవారం రోజున పారామెడికల్ సిబ్బందికి ఓరియంటేషన్ తరగతులు నిర్వహించి సమగ్ర ప్రాథమిక ఆరోగ్యం గురించి, ఎన్‌సిడి ఫ్యామిలీ వెల్ఫేర్, కేసీఆర్ కిట్, ప్రివెంటివ్ స్టెప్స్ మొదలగు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందని సుబ్బారాయుడు తెలియజేశారు. అందరూ ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి బాధ్యతాయుతంగా సేవలు అందించాలని కోరారు. శిక్షణా కార్యక్రమంలో 300 మంది పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరజ, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంసిహెచ్ ప్రశాంతి, డీపీఓ రత్నమాల, డీపీహెచ్ఎన్ చారీ, షఫీ అసిస్టెంట్ ట్యూటర్స్ బుక్కా వెంకటేశ్వర్ డీఈఎంఓ పాల్గొన్నారు.

# మందమర్రిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

**- మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ శాఖ**

మందమర్రి, ప్రభాతవార్త :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో పుట్టగొడుగుల బెల్ట్ షాపులు పుట్టుకువస్తున్నాయి. ఏ కాలనీలో చూసిన బెల్టు షాపులో స్వాగతం పలుకుతున్నాయి. ఒక్కో కాలనీలో రెండు లేదా అంతకంటే ఎక్కువ బెల్టు షాపులు ఉన్నాయంటే మద్యం అమ్మకాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. పట్టణ కేంద్రంలో దాదాపుగా 50 నుండి 100 వరకు బెల్ట్ షాపులు ఉన్నాయంటే లిక్కర్ విక్రయాలు ఏ విధంగా సాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. కొన్ని బెల్ట్ షాపులలో సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన బ్యాంకు బుక్, ఏటీఎం కార్డ్‌లు తమ వద్ద ఉంచుకొని సింగరేణి ఉద్యోగులకు ప్రతిరోజు మద్యం ఇస్తూ నెలవారీగా డబ్బులు డ్రా చేసుకుంటున్నారని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులు అందుతే తప్ప మేమేమి చేయలేమంటూ నెలవారి వేతనాలు పొందుతూ కార్యాలయానికి పరిమితమవుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్టు షాపులను నియంత్రించకపోతే బెల్ట్ షాపుల ముందు బాధిత కుటుంబాలు ధర్నా చేసే పరిస్థితి నెలకొని ఉందని దీనికి వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రజలు కూడా మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారు.





## ఓం అష్టోత్తర యోగా పీట్ అధ్యక్షుడి ఘనంగా జన్మదిన వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త :

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో ఓం అష్టోత్తర యోగా ఫీట్ ఆధ్వర్యంలో యోగా పీట్ అధ్యక్షులు ముక్త వేణుగోపాల్‌ను యోగా సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంచుతూ, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ముక్త వేణుగోపాల్ యోగా పీట్‌కు చేసిన సేవలను పలువురు యోగా సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ గుండ విజయ్‌కుమార్ ఆర్య, ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు శ్రీశైలం, చకినారపు అనిల్, ప్రచార కార్యదర్శి సతీష్‌రావు, కోశాధికారి మల్యాల శ్రీపతి, నిత్య యోగా సాధకులు మధుసూదన్, మధు, రవి, విఘ్నేష్, ముఖేష్ రమేష్, మహేందర్, మారుతి, శేఖర్, సతీష్, పాపన్న, లావణ్య తదితర సభ్యులు పాల్గొన్నారు.

## తైక్వాండో ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్‌లో జిల్లా వాసులకి పసిడి బహుమతి

మంచిర్యాల, ప్రభాతవార్త :



ఈ నెల 22-23న వరంగల్‌లో జరిగిన తైక్వాండో ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్‌లో యు-53 విభాగంలో ఎం.సుజిత్ పసిడి పతాకం, యు-58 విభాగంలో కె. శశిప్రీతం పసిడి పతాకం, యు-68 విభాగంలో ఆర్. రోహిత్ వెండి పతాకం సాధించారు. అమృత్‌సర్‌లో జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో పాల్గొంటారు అని జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాపెల్లి వెంకటస్వామి, అధ్యక్షులు బుచ్చి రామారావు, శిక్షకులు మండ శ్రీనివాస్ తెలిపారు.

## తపాలాపూర్ గ్రామంలో ఎన్‌సిడి కిట్ల పంపిణీ

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో బిపి షుగర్ రోగులకు గ్రామ సర్పంచ్ నైనాల తిరుపతి చేతుల మీదుగా ఎన్‌సిడి కిట్లను అందజేశారు. బిపి షుగర్ వ్యాధి తగ్గుటకు మందులను పంపిణీ చేస్తూ మందులు ఎలా వాడాలి, ఎలా భద్రపరుచుకోవాలి, ఏ సమయంలో వేసుకోవాలి అనే పూర్తి వివరాలు కలిగిన ఎన్‌సిడి కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్ కొల్లూరి కమలాకర్, ఆరోగ్య కార్యకర్తలు అపరంజి, విజయ, లలిత, ఆశాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సిడి కిట్లను పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు

# హస్తకళకు మరింత ప్రోత్సాహం..

✧ త్వరలో శిక్షణ ప్రారంభిస్తాం ✧ దండారి ఉత్సవాల్లో పాల్గొన్న ఐటిడిఏ పీవో వరుణ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి



దండారి ఉత్సవాల్లో ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి



జంగాంలో హస్తకళ ద్వారా తయారు చేసిన పనిముట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**జైనూర్, ప్రభాతవార్త**

హస్తకళకు మరింత ప్రోత్సాహం కల్పిస్తామని ఐటిడిఏ పీవో వరుణ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిలు అన్నారు. బుధవారం మండలంలోని జంగాం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఉన్న ఓజాలు చేతివృత్తి కళలో పనిముట్లు తయారు చేసిన పరికరాలను పరిశీలించారు. హస్తకళను నమ్ముకుని జీవిస్తున్న ఓజాలను ఆదుకునేందుకు త్వరలో తరగతులు ప్రారంభిస్తామన్నారు. హస్తకళ నేర్చుకునేందుకు పరికరాలు తయారు చేసేందుకు కమ్యూనిటి భవనం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

త్వరలో ఈ భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న దండారి ఉత్సవాల్లో పాల్గొని ఆదివాసులతో కలిసి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో, జిల్లా అదనపు కలెక్టర్ స్థానికులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు చిర్లె లక్ష్మణ్, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, సర్పంచ్ కుంర శ్యామ్‌రావు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ జజ్జాద్‌అలీ, తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి పనులకు భూమిపూజ

**ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త**

ఆసిఫాబాద్ మండలంలో అభివృద్ధి పనులకు ఎంపీపీ మల్లికార్జున్ భూమిపూజ చేశారు. బుధవారం మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మంజూరైన 1లక్ష 8వేల రూపాయలతో ప్రాథమిక పాఠశాల యొక్క ప్రహారిగోడ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతి బలరాం, జేఈ రాంకిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు .

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని ద్వారకానగర్ కాలనీకి చెందిన విలాస్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నాగార్జున అనే యువకుడు బుధవారం తన పుట్టిన రోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి అండగా నిలిచాడు. విలాస్ కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ. 1000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండి వంశీ, పోతుల కళ్యాణ్, రాజేష్, సది పాల్గొన్నారు.



## గుండెపోటుతో టీఆర్ఎస్ నాయకుడి మృతి

**సిర్పూర్(టి), ప్రభాతవార్త**



మండలంలోని పారిగాం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు దుర్కె భయజి(26) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మృతుడి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కోఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, ఎంపిపి సువర్ణ, ఉమాజి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుకారాం, ఎంపిటిసి సోహెల్ అహ్మద్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారంలో లక్ష్మణచందా నాయకులు

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో లక్ష్మణచందా మండల నాయకులు ప్రచారంలో ఇంటింటా తిరుగుతూ మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఎనిమిది సంవత్సరాల టీఆర్ఎస్ సాధించి ప్రగతిని ప్రజలకు వివరించారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న వారికి తమ ఓటును తెరాసకు వేయాలని కోరారు. వృద్ధులకు పించన్ వస్తుంది. కేసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. టీఆర్ఎస్‌ను మరోసారి దీవించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా జిల్లా టీఆర్ఎస్ కార్యదర్శి అద్వల రమేష్, లక్ష్మణచందా మండల కన్వీనర్ కోరిపెల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి నరేష్‌రెడ్డి, నర్సాపూర్ ఎంపిటిసి గుజ్జారి గణేష్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## 9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు 994 దరఖాస్తులు

**- ప్రిన్సిపల్ చక్రపాణి**

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త**

జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను 9వ తరగతిలో ఖాళీగాఉన్న సీట్ల భర్తీ కసం దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 25తో గడువు ముగిసినట్లు ప్రిన్సిపల్ చక్రపాణి తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 994 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తులు చేసుకున్నారని, ఈ పరీక్ష 2023 ఫిబ్రవరి 11వ తేదీ ఆదివారం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో కుల(జనరల్/ఎస్సీ /ఎస్టీ)ప్రాంతం (గ్రామీణ/పట్టణ)/ అంగవైకల్యం విషయంలో గాని పొరపాటున సరియైన సమచారం ఇవ్వనట్లయితే దానిని సరిదిద్దుకునేందుకు ఈనెల 26, 27 తేదీలలో అవకాశం ఉంటుందని తెలిపారు. నవోదయ విద్యాలయ సమితి వెబ్‌సైట్ నందు మీ క్రిడియన్షియల్స్ ద్వారా లాగిన్ అయి సరిదిద్దుకోవాలని వారు తెలిపారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**సిర్పూర్(టి), ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని గంగాయిగూడెం కాలనీకి చెందిన ఎల్ముల రవి (32) సోలార్ బ్యాటరీ వైర్‌ద్వారా షాక్ తగిలి మృతిచెందినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రవి పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తుండేవాడు. మంగళవారం సాయంత్రం తన పొలంలోకి కోతులు రాగా వాటిని తరిమే క్రమంలో కోతులు మృతుడు రవిపైకి రాగా తప్పించుకునే క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న కాలువలో జారిపడగా కాలువలో పడి ఉన్న సోలార్ బ్యాటరీ వైర్‌షాక్‌తో మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి భార్య రజిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉద్యోగాల భర్తీలో కేంద్రం పూర్తిగా విఫలం

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని చేయడంలో పూర్తిగా విఫలమైందని డీవైఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తానని, సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు వాటిని భర్తీ చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేయకుండా ప్రైవేటు పరం చేసే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. అదే విధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తు కలెక్టరేట్ ఏవో రఫత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు సతీష్, నిచల్ , సహాయ కార్యదర్శి టికానంద్, నాయకులు పాల్గొన్నారు.



# వరిధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**- పాల్గొన్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** వరి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర అనురాగ్ జయంతి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా తంగళపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు జరిపేందుకు తొందరగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మార్కెటింగ్ సెంటర్లలో అన్ని వసతులు చూసుకొని తొందరగా ఓపెన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సదానందం, ఎంపీపీ పడగల మానస, ఎంపిడివో లచ్చాలు, ప్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఏవో, ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**- నాణ్యత లోపిస్తే అధికారులపై చర్యలు - అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని అలాగే నాణ్యత లోపంతో నిర్మాణాలు చేపడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు), అరుణశ్రీ జగిత్యాల జిల్లా లింగంపేట్, రవీంద్రనాథ్ టాగూర్‌నగర్, తులసినగర్, తారకరామనగర్, విద్యానగర్, గోత్రాల కాలని, భవానినగర్‌లలో చేపడుతున్న అభివృద్ధి పనులను, పారిశుద్ధ్య పనులను బుధవారం పర్యవేక్షించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రతి రోజు మురికి కాలువలను



శుభ్రపరుస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లడం, మలాథియన్ స్ప్రే చేయించడం, నీటి నిలువలు వున్న ప్రాంతాలు గుర్తించి అందులో ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ చేయించడం, పారిశుద్ధ్య పనులలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడుతాయని పారిశుద్ధ్య సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి, ఇట్టి పనులను నాణ్యతతో నిర్ణిత సమయంలో పూర్తి చేయించుటకు సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రాజేశ్వర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు జి.శరణ్‌తేజ, ఎ.అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల యెల్లం, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర బాలే అశోక్, రాము, వర్క్ ఇన్స్పెక్టర్ అంజర్, నీల మోహన్, వేణు ఉన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు స్మరించుకోవడం మనందరి బాధ్యత

**- అదనపు ఎస్పీ చంద్రయ్య**



**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్, వివిధ పోలీస్ స్టేషన్ల ఆవరణలో పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సేవ కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారి త్యాగాలను స్మరిస్తూ ఉండాలని అన్నారు. ఫ్లాగ్ డేలో భాగంగా నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్‌మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, సైబర్ నేరాల



గురించి, డయల్ 100, షీ టీం, పోలీసు విధులు మరియు పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, పోలీస్ స్టేషన్ ఆవరణ, ఎస్‌హెచ్‌వో రూమ్, స్టేషన్ రైటర్స్, లాక్ అప్ స్, రిసెప్షన్ ఇంచార్జి రూమ్, టెక్ టీం రూం, తదితర పరిసరాలు మరియు విహెచ్ఎఫ్ వైర్లెస్ సెట్ చూపించి పోలీసు అధికారులు నిర్వహిస్తున్న విధుల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు రాగానే విచారణ చేసి ఏవిధంగా కేసు నమోదు చేయడం జరుగుతుంది, నిందితులను అరెస్టు చేయడం కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి వివరించారు. ఆర్ఎస్ఐ శ్రవణ్ పోలీసు శాఖలో వినియోగించే ప్రతి ఆయుధం పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. పలు రకాల ఆయుధాలు, వాటి పేర్లు, వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డీఎస్పీ విశ్వప్రసాద్, సిఐ అనిల్ కుమార్, ఎస్ఐలు దామోదర్, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ రాజు, శ్రవణ్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్



**చందుర్తి, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోళ్లపై చందుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కేసీడీసీసీ బ్యాంకు చైర్మన్ రవీందర్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి, జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన ఫ్రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చందుర్తి మండలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా, వేగంగా జరగాలని అలాగే రవాణా విషయంలో ఇబ్బందులు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా రైస్ మిల్లర్స్ ధాన్యం దించుకునే క్రమంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని అలాంటివి జరగకుండా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరారు. సకాలంలో గన్నీ సంచులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సింగిల్‌విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, తహసీల్దార్ మజీద్, ఎంపిడివో రవీందర్, ఐకెపి ఎపిఎం రజిత, మండల వ్యవసాయ అధికారి మహేశ్వరి, చందుర్తి, సనుగుల సింగిల్విండో సీఈవోలు గంగారెడ్డి, శ్రీవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికే పెద్ద పీఠ

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**పెగడపల్లి - ప్రభాతవార్త :** పేద ప్రజల ఆరోగ్యానికే పెద్ద పీఠా అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెగడపల్లి మండలం ల్యాగలమర్రి గ్రామానికి చెందిన భూమయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని వైద్య చికిత్స కోసం రూ.2.5 లక్షల ఎల్వోసిని బుధవారం హైదరాబాద్‌లో భూమయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.

# సిఎస్ఆర్ పనులకు సంబంధించి డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ పిపి అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ అన్ని ఏరియాల జిఎంలతో ఏరియాల వారీగా సిఎస్ఆర్ ద్వారా చేపట్టిన, చేపడుతున్న పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ బుధవారం నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ 1 నుంచి జిఎం కల్వల నారాయణ, ఎస్ఓటుజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్. లక్ష్మినారాయణ, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, డిజిఎం సివిల్ నవీన్ తదితరులున్నారు.

# ప్రారంభమైన కార్తీకమాసం



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** శివకేశవులకు అత్యంత ఇష్టమైన కార్తీకమాసం ఈనెల 26 బుధవారం నుండి ప్రారంభమై నవంబర్ 23 వరకు కొనసాగుతుందని జ్యోతిష్య శాస్త్ర నిపుణులు తెలిపారు. సహజంగా కార్తీకమాసం దీపావళి మరుసటి రోజున ప్రారంభ మవుతుందని, దీపావళి తర్వాత వచ్చే పాడ్యమి రోజున కార్తీక మాసాన్ని ప్రారంభిస్తారని, కాని ఈ సంవత్సరం కార్తీకమాసం ప్రారంభం విషయంలో చాలా గందరగోళం నెలకొందని, ఈ సంవత్సరం దీపావళి మరుసటి రోజున కాకుండా ఆ తర్వాత రోజు ప్రారంభమైందని తెలిపారు. మిగతా మాసాలతో పోలిస్తే కార్తీక మాసానిక ప్రత్యేకత ఉంటుందని, అందుకే కార్తీకమాసానికి సమానమైన మాసం లేదని, శ్రీమహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడని, వేదంతో సమానమైన శాస్త్రం లేదని, గంగతో సమానమైన తీర్థం లేదని స్కంద పురాణంలో చెప్పబడిందని అన్నారు. ఈ మాసం శివుడికి చాలా ఇష్టమైన మాసమని, శివభక్తులు చాలా భక్తి భావంతో ఈ కార్తీక మాసంలో పూజలు చేస్తే అనుకున్నవన్నీ సిద్ధిస్తాయని, పాపాలు తొలగిపోయి, మోక్షం కలుగుతుందని వారి నమ్మకం అని అన్నారు.

# ఈ నెల 31 నుంచి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఈ నెల 31 నుంచి నవంబర్ 6 వరకు 2022 సంవత్సరానికి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ తెలిపారు. ఈ సంవత్సర అభివృద్ధి చెందిన దేశం కోసం అవినీతి రహిత భారత దేశం అనే నినాదంతో ఆర్జీ 2 ఏరియాలోని అన్ని గనులు, శాఖలలో విజిలెన్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా అన్ని గనులు, శాఖలలో సమగ్రతా ప్రతిజ్ఞతోపాటు ప్రతి ఉద్యోగికి చీఫ్ విజిలెన్స్ ఆఫీస ద్వారా సందేశం, విజిలెన్స్‌పై అవగాహనకల్పించేందుకు పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు, ఉద్యోగులకు వ్యాస రచన పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు.